చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 9696571571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 3340 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం 18 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

## ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల
- మహబూబ్‌నగర్, వరంగల్ నియోజకవర్గాలకు ఎన్నికల ప్రక్రియ
- సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- పాత ఓటర్లు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని స్పష్టం
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

## మోదీ ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్..



- ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్ వాడుతున్న ప్రధాని మోదీ
- యువతకు చేరువ-య్యేందుకు కొత్త కమ్యూనికేషన్ వ్యూహం
- 'ఫ్లెక్స్', 'ఫోమో', 'ఓజీ' వంటి పదాల వినియోగం
- ఎస్‌ఈఓసీసీ, ఇండియా-డెన్మార్క్ సదస్సుల్లో ఈ పదాల ప్రస్తావన
- యువ ఓటర్లను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా విశ్లేషణ

2

## సిట్టింగ్ జడ్జితో విచారణకు కేటీఆర్ సవాల్



- కేసీఆర్ ఆస్తులపై ఆరోపణలను ఖండించిన కేటీఆర్
- 67 ఎకరాల భూమిపై కేటీఆర్ వివరణ
- 933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తామని ప్రకటన
- రేవంత్ ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు

2

## డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు.. త్రుటిలో తప్పిన ప్రమాదం



»2

## కేటీఆర్ సిబ్బంది విచారణ: సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచండి.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- పోలీస్ స్టేషన్‌లో తమపై దాడికి యత్నించారని కేటీఆర్ సిబ్బంది ఆరోపణ
- తదుపరి విచారణకు హాజరైనప్పుడు వారికి రక్షణ కల్పించాలని కోర్టు ఆదేశం
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ఉన్నతాధికారులకు నోటీసులు

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోల విచారణకు సంబంధించిన కీలకమైన సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని సైఫాబాద్ పోలీసులను తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సెప్టెంబర్ 14న వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళ్లిన సమయానికి సంబంధించిన ఫుటేజీని భద్రంగా ఉంచాలని జస్టిస్ టి. మాధవి దేవి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెం బర్ 7న అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న గందరగోళానికి సంబం ధించి, సెప్టెంబర్ 14న కేటీఆర్ పర్సనల్ అసిస్టెంట్ కుంభా మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేశ్ మాణిక్యలను పోలీసులు విచారణకు పిలిచారు. అయితే, పోలీస్ స్టేషన్‌లో విచారణ జరుగుతున్న సమయంలో ముసుగులు ధరించి న కొందరు వ్యక్తులు తమపై ఆయుధాలతో దాడికి యత్నించారని, ఆ సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపిస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు.



»2

## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు.. పర్యావరణహిత వేడుకలపై ప్రశంసలు



- బడా గణేశ్ ను దర్శించుకున్న హరీశ్, తలసాని, కాలేరు వెంకటేశ్
- ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలన్న హరీశ్ రావు
- నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలని సూచన

»2

## కీసర పోలీస్ స్టేషన్‌లో లంచం బాగోతం.. ఏసీబీకి అడ్డంగా దొరికిన కీసర సీఐ, ఎస్ఐ



- రూ.5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కీసర సీఐ, ఎస్ఐ
- స్టేషన్ బెయిల్ కోసం లంచం డిమాండ్ చేసిన పోలీసులు
- ఏసీబీ వలకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన సబ్-ఇన్‌స్పెక్టర్

»2

## తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల తేదీలు ఇవే!

- తెలంగాణలో ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షల తేదీలు విడుదల
- నవంబర్ 29న ఎస్ఐ, డిసెంబర్ 20న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష
- మొత్తం 7,437 పోస్టులకు 5.77 లక్షలకు పైగా దరఖాస్తులు
- ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌కు సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగింపు




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు కీలకమైన ప్రకటన వెలువడింది. ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రాథమిక రాత పరీక్ష (ప్రిలిమినరీ) తేదీలను తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి ఖరారు చేసింది. ఈ వివరాలను టీఎస్ఎల్‌పీఆర్బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం, ఎస్ఐ (SI) పోస్టులకు 2026 నవంబర్ 2న, కానిస్టేబుల్ పోస్టులకు 2026 డిసెంబర్ 20న ప్రిలిమినరీ రాత .....

»2

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా
- సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కేటీఆర్ సిబ్బంది విచారణ: సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచండి.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

**మొదటిపేజీ తరువాయి..** తమను మధ్యాహ్నం 2 గంటల వరకు వేచి ఉండేలా చేశారని, ఆ తర్వాత కొందరు వ్యక్తులు గుంపుగా విచారణ గదిలోకి ప్రవేశించి దుర్భాషలాడారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దాడి యత్నంపై ఫిర్యాదు చేసేందుకు పోలీసులు నిరాకరించారని కూడా ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలను హోం శాఖ ప్రభుత్వ న్యాయవాది తోసిపుచ్చారు. ఇవన్నీ పచ్చి అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు. ఓ కార్యక్రమానికి డీజే అనుమతి కోసం కొందరు వ్యక్తులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఇప్పటికే ఫిర్యాదు నమోదైందని కోర్టుకు వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పిటిషనర్లు తదుపరి విచారణకు హాజరైనప్పుడు వారికి తగిన రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని హోం సెక్రటరీ, డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, డీసీపీ, ఖైరతాబాద్ ఏసీపీలకు నోటీసులు జారీ చేసింది.

## తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల తేదీలు ఇవే!

**మొదటిపేజీ తరువాయి..** పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (SPF), అగ్నిమాపక, జైళ్ల శాఖల పరిధిలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 16 వరకు కేవలం 28 రోజుల వ్యవధిలో మొత్తం 5,77,064 దరఖాస్తులు అందినట్లు బోర్డు వెల్లడించింది. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సగటున ఒక్కో అభ్యర్థి 1.34 పోస్టులకు దరఖాస్తు చేసినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దరఖాస్తుదారుల్లో 74.66 శాతం పురుషులు, 25.33 శాతం మహిళలు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ అభ్యర్థులు 49.19 శాతం, ఎస్సీ/ఎస్టీలు 43.60 శాతం, ఓసీలు 7.20 శాతం చొప్పున ఉన్నారు.

## డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు.. త్రుటిలో తప్పిన ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్‌కు పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడగా, ఆయన కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో చింతపల్లి వద్దకు రాగానే ఆయన కారులో నుంచి పొగలు రావడం మొదలైంది. కారులో ఉన్న పవర్ బ్యాంక్ పేలడంతో కేబిన్‌లో మంటలు వేగంగా వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే, సిబ్బంది కారును నిలిపివేసి కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్ మాత్రం స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే మరో వాహనంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరి వెళ్లారు. తమ నాయకుడి కారులో మంటలు చెలరేగాయన్న వార్త తెలియడంతో నియోజకవర్గ ప్రజలు, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఆయన సురక్షితంగా ఉన్నారని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు..

### పర్యావరణహిత వేడుకలపై ప్రశంసలు

**మొదటిపేజీ తరువాయి..** భాగ్యనగరం నడిబొడ్డున కొలువైన ప్రపంచ ప్రసిద్ధ ఖైరతాబాద్ పంచముఖ సంకట మహాగణపతిని బీజేపీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు దర్శించుకున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... చార్మినార్, గోల్కొండ కోటల మాదిరిగానే హైదరాబాద్ అంతర్జాతీయ బ్రాండ్ ఇమేజ్‌ను నలుదిశలా సగర్వంగా చాటడంలో ఖైరతాబాద్ వినాయకుడి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేవలం పరిమాణంలోనే కాక, భక్తుల నమ్మకంలోనూ ఇది 'బడియా గణేశ్'గా నిలిచిందని అభివర్ణించారు. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తులో పూర్తిగా మట్టితో రూపుదిద్దుకున్న పంచముఖ సంకట మహాగణపతిని ప్రతిష్ఠించి ఉత్సవ కమిటీ పర్యావరణ పరిరక్షణకు గొప్ప సందేశమిచ్చిందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి ముప్పు లేని మట్టి వినాయకులనే పూజించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు ఉత్సవాలను ఎంత వైభవంగా నిర్వహిస్తున్నామో, నిమజ్జన ఘట్టంలోనూ అంతే అప్రమత్తత అవసరమని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పటాన్‌చెరు పరిధిలో నిమజ్జనం సమయంలో చోటుచేసుకున్న విషాదకర సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ముందస్తుగా ప్రభుత్వ యంత్రాంగం, ఉత్సవ సమితులు సమన్వయంతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.

## మోదీ ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్..

**మొదటిపేజీ తరువాయి..** ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగ శైలిలో మార్పులు చేస్తూ, యువతకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా, నేటి తరం యువత (జెన్–జీ) ఎక్కువగా వాడే ఆధునిక పరిభాషను, స్లాంగ్ పదాలను తన ప్రసంగాల్లో ఉపయోగిస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు. ఆయన ప్రసంగాల్లో ఈ కొత్త పదజాలం వాడటం వెనుక, యువ ఓటర్లను ఆకట్టుకోవాలనే స్పష్టమైన వ్యూహం కనిపిస్తోంది. ఇటీవల ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ కళాశాల పూర్వ విద్యార్థులను 'ఓజీ' (OG)లుగా అభివర్ణించారు. జెన్–జీ పరిభాషలో 'ఓజీ' అంటే 'ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్' అని అర్థం. అంటే తమ రంగంలో అత్యంత ప్రావీణ్యం ఉన్నవారిని, ప్రత్యేకమైన వారిని గౌరవంగా ఇలా పిలుస్తారు. ఇదే ప్రసంగంలో 'ఫ్లెక్స్' (Flex) అనే పదాన్ని కూడా ఆయన వాడారు. "ఈ రోజుల్లో కూడా ఢిల్లీ యూనివర్సిటీలో మీరు ఎస్ఆర్‌సీసీ విద్యార్థి అని చెప్పుకోవడం ఒక 'ఫ్లెక్స్' లాంటిది" అని ఆయన వ్యాఖ్యానించారు. తమకున్న హోదాను, నైపుణ్యాన్ని లేదా విజయాన్ని గర్వంగా ప్రదర్శించడాన్ని 'ఫ్లెక్స్' అంటారు. ఇంతకుముందు 2022లో డెన్మార్క్ ప్రధానితో కలిసి ఇండియా–డెన్మార్క్ బిజినెస్ ఫోరమ్‌లో ప్రసంగిస్తూ ప్రధాని 'ఫోమో' (FOMO) అనే పదాన్ని ప్రస్తావించారు. 'ఫియర్ ఆఫ్ మిస్సింగ్ అవుట్' అనే పదబంధానికి సంక్షిప్త రూపమే ఈ 'ఫోమో'. సోషల్ మీడియాలో ఈ పదం చాలా ప్రాచుర్యం పొందింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టని వారు గొప్ప అవకాశాన్ని కోల్పోతారని, వారు 'ఫోమో'కు గురవుతారని చెప్పడానికి మోదీ ఈ పదాన్ని చమత్కారంగా ఉపయోగించారు. ప్రధాని మోదీ ఈ తరహా పదాలను ఉపయోగించడం ఒక విస్తృత కమ్యూనికేషన్ వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. సోషల్ మీడియా, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ తరహా కంటెంట్‌తో యువతను ఆకట్టుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. సంప్రదాయ రాజకీయ ప్రసంగాలకు భిన్నంగా, మారుతున్న కాలానికి అనుగుణంగా తనను తాను మలచుకుంటూ యువతరంతో మమేకం అయ్యేందుకు మోదీ చేస్తున్న ఈ ప్రయత్నం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

## సిట్టింగ్ జడ్జితో విచారణకు కేటీఆర్ సవాల్

**మొదటిపేజీ తరువాయి..** మాజీ సీఎం కేసీఆర్ ఆస్తులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఇన్నాళ్లూ ప్రచారం చేసి.. అసెంబ్లీలో మాత్రం 67 ఎకరాలు ఉన్నట్లు సీఎం చెప్పారని కేటీఆర్ అన్నారు. తప్పుడు ప్రచారం చేసినందుకు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు 933 ఎకరాల భూమి ఉందని ప్రభుత్వం నిరూపిస్తే ఆ భూములను రాసిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై పుట్టుపూర్వోత్తరాలతో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారని, తమ తాతకు వందల ఎకరాల భూమి ఉండేదని కేటీఆర్ చెప్పారు. ఇప్పుడు 67 ఎకరాలు ఉండటం తప్పా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రేవంత్‌రెడ్డి ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించుకున్నానని చెబుతున్నా.. రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ లాంటి ఇల్లు, ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆయన తమ్ముళ్లు ఏరోస్పేస్ కంపెనీలు ఎలా ఏర్పాటు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం అయ్యాక ఆయన చిన్నాన్న ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో వివరించాలని కోరారు. రేవంత్‌రెడ్డి తమ పార్టీ నేతలపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రతి పథకంలోనూ స్కామ్ ఉంటోందని ఆరోపించారు.

## కీసర పోలీస్ స్టేషన్‌లో లంచం బాగోతం..

### - ఏసీబీకి అడ్డంగా దొరికిన కీసర సీఐ, ఎస్ఐ

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో ఇద్దరు పోలీసు అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి చిక్కారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటన జరిగింది. రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేసి, స్వీకరించిన కేసులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్/ఎస్‌హెచ్ఓ అర్కపల్లి ఆంజనేయులు, సబ్–ఇన్‌స్పెక్టర్ ద్యాప జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. ఒక కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో పాటు బాధితుడిని, అతని స్నేహితుడిని ఇకపై వేధించకుండా ఉండేందుకు ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తమ ప్రకటనలో వెల్లడించింది. పోలీసుల వేధింపులు ఎక్కువవడంతో బాధితుడు నేరుగా ఏసీబీని ఆశ్రయించాడు. ముందుగా రూ.10 లక్షలు డిమాండ్ చేసిన పోలీసులు, చివరికి రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితుడితో గత కొన్ని రోజులుగా నిందితులు బిర్యానీలు, కూల్ డ్రింకులు తెప్పించుకుని వేధించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో గణేష్ నిమజ్జన డ్యూటీలో ఉన్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, కీసర చెరువు సమీపంలో ఒక కారులో రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు సూచన మేరకే ఎస్ఐ ఈ డబ్బును స్వీకరించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఏసీబీ అధికారులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, ఎస్ఐని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్ అనంతరం ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ ఇద్దరినీ అరెస్ట్ చేసిన ఏసీబీ, వారిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కీసర పోలీస్ స్టేషన్‌తో పాటు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు నిర్వహించింది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, టోల్–ఫ్రీ నంబర్ 1064కు సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ ప్రజలకు సూచించింది.

## గణేశ్ నిమజ్జనం: హైదరాబాద్‌లో పోలీసుల కవాతు..

### - రంగంలోకి ఆర్ఏఎఫ్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాలు, సెప్టెంబర్ 25న జరగనున్న విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో నగర పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (RAF) సిబ్బందితో కలిసి గురువారం నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడటం, మత సామరస్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కవాతు చేపట్టారు. గోల్కొండ జోన్ డీసీపీ జె. రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. గోషామహల్, బేగంబజార్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ కవాతు నిర్వహించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నుంచి మొదలైన ఈ ఫ్లాగ్ మార్చ్.. పటేల్ నగర్, దారుస్సలాం, ఘోడే కీ ఖబర్, జుమ్మేరాత్ బజార్ టీ–జంక్షన్ మీదుగా సాగింది. స్థానిక పోలీసులతో పాటు ఆర్ఏఎఫ్ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. పండుగ సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు భరోసా కల్పించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు, ఊరేగింపులో పాల్గొనేవారు పోలీసుల నిబంధనలు, సూచనలను కచ్చితంగా పాటించాలని గోషామహల్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రవణ్ కుమార్ తెలిపారు. పోలీసులు సూచించిన మార్గాల్లో, నిర్దేశిత సమయంలోనే ఊరేగింపులు జరపాలని, ట్రాఫిక్‌కు లేదా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని స్పష్టం చేశారు. గణేశ్



నిమజ్జనం రోజున హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 20,000 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించనున్నారు. ఇటీవల పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీహెచ్ఎంసీ, ఇతర శాఖల అధికారులతో కలిసి బాలాపూర్ నుంచి ట్యాంక్ బండ్ వరకు 19 కిలోమీటర్ల నిమజ్జన మార్గాన్ని తనిఖీ చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
శుక్రవారం | హైదరాబాద్
18 - 09 - 2026
www.netisubhodaya.com



## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- సర్పంచ్ బానోతు జ్యోతి కొండ
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ



**బోనకల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులను గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులను అందజేసి, వారి విద్యాభ్యాసం గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనను అలవర్చుకుని చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యా కమిటీ మాజీ చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విజయలక్ష్మి , మంజూష, వెంకటలక్ష్మి , త్రివేణి, మరియమ్మ, రమాదేవి, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రథమ లక్ష్యం.. వ్యాధుల నివారణే ధ్యేయం




**బోనకల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడటమే తమ లక్ష్యమని బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. గ్రామ ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆమె కోరారు. దోమల వృద్ధిని అరికట్టి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబం పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరిస్తే బోనకల్‌ను మరింత స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దవచ్చని సర్పంచ్ తెలిపారు. “పరిశుభ్రమైన పరిసరాలు.. ఆరోగ్యకరమైన జీవనం” అనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ నిరంతరం పనిచేస్తుందని బానోతు జ్యోతి కొండ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, మాజీ సర్పంచ్ కోటి వెంకటేశ్వర్లు, గారి మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీను, వార్డు సభ్యులు షేక్ మీరా సాహెబ్ మరియు గ్రామ పెద్దలు తెల్లాకుల శ్రీనివాసరావు, నందమూరి సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, మోర్ల శ్రీను, గంగుల పుల్లయ్య, జరుపూల శివకృష్ణ, పవన్ మరియు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాగోల్ సహ భావన ఉత్సవ సమితి బి బ్లాక్స్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**నాగోల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** నాగోల్ లోని సహ భావన ఉత్సవ సమితి బి బ్లాక్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడికి మూడవరోజు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత మూడేళ్ల నుండి ఇక్కడ వినాయకుడిని నెలకొల్పి ఘనమైన పూజలు, సాంస్కృతక కార్యక్రమాలు, డీజే పాటలతో దాండియా నృత్యాలు, అందరి ఐక్యమత్యంతో ఒక కుటుంబ సభ్యులు లాగా నిర్వహించుకుంటామని అన్నారు. ప్రతిరోజు నిత్య అన్న ప్రసాద తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంత విజయవంతంగా నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అట్లాగే దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సురేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అభినయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కోటి రెడ్డి, జాయింట్ సెక్రటరీ శేషేందర్, ట్రెజరర్ చిన్నోడా నాయక్, ప్రతి టవర్ నుండి ఈసీ మెంబర్స్ బి1 నుండి గురు ప్రసాద్, సత్యనారాయణ, బి 2 నుండి చిన్నోడ నాయక్, వినోద్, బి 3 నుండి గడ్డం సాయి, అభినయ్ కుమార్, బి 4 నుండి నాగేశ్వర్, కోటి రెడ్డి, బి5 నుండి ఈశ్వర్ రావు, శేషేంద్ర రావు, బి 6 నుండి చెన్నప్ప రెడ్డి, క్రాంతికుమార్, బి 7 నుండి సురేష్ కుమార్, సతీష్, బి8 నుండి సురేష్ రెడ్డి, మధు,అసోసియేషన్ ప్రెసిడెంట్ కాజామియా, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ అర్చన, జాయింట్ సెక్రెటరీ పప్పుల సుధాకర్, ట్రెజరర్ వెంకటేశ్వర్ అపార్ట్మెంట్ వాసులు, అట్లాగే అందరి ఈసీ మెంబర్స్ సహకారంతో ముందుకు వెళ్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.

## వాడి లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ధర్పల్లి మండలం వాడి గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ యూత్ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సృష్టికి మూలకారకుడైన విశ్వకర్మ దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని, సమాజ పురోగతికి ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ప్రతి ఏటా ఈ వేడుకలను ఐక్యమత్యంగా జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎమ్మార్పీఎస్ ధర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి తెడ్డు సాయికుమార్, చెలిమెల రాందాస్, రంజిత్, రాకేష్, నర్సయ్య, రమేష్‌లతో పాటు గ్రామ యువకులు దశరథ్, సతీష్, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## బోటిగూడలో తెలంగాణ విమోచన దినోత్సవం



**శంషాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** బోటిగూడ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బి జె వై ఎం రంగారెడ్డి జిల్లా నాయకులు మద్దూరి విజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ విమోచన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమకారుల సేవలను గుర్తుచేసుకుంటూ వారికి నివాళులు అర్పించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజలు నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది స్వేచ్ఛా వాతావరణంలో జీవించే పరిస్థితులు ఏర్పడిన రోజుగా సెప్టెంబర్ 17కు చారిత్రక ప్రాధాన్యత ఉందని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

## నర్కూడలో విశ్వకర్మ జయంతి వేడుకలు



**శంషాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పెద్దోజు మాధవాచారి ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి సేవలను, విశ్వకర్మ సమాజం వృత్తి నైపుణ్యాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కమ్మరి ప్రకాష్ చారి, పెద్దోజు సుదర్శన్ చారి, పెద్దోజు శ్రీశైలం చారి, కమ్మరి నరసింహ చారి, కుమ్మరి నరసింహ చారి, కమ్మరి శ్రీధర్ చారి, కుమ్మరి రాజు చారి, కమ్మరి ప్రభు చారి, జంగా చారి, కార్తీక్ చారి, సిద్ధులు చారి, గౌతమ్ చారి, ప్రవీణ్ చారి, రాము చారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలోనే తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది: డాక్టర్ మెతుకు ఆనంద్







**వికారాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** వికారాబాద్: తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకంతో పాటు పార్టీ జెండాను ఎగురవేసి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గిరిజనుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆనంద్ పేర్కొన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. గిరిజన విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో అప్పటి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని, ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణకు ప్రోత్సాహం అందించడంలో కేసీఆర్, అప్పటి గురుకులాల కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.గిరిజనుల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కేసీఆర్‌కు కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించామని ఆనంద్ అన్నారు. ఇదే సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.కేసీఆర్ పాలనను అభివృద్ధికి ప్రతీకగా అభివర్ణించిన ఆనంద్, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రయిగూడెం గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం




**ఇల్లందు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** టేకుల పల్లి మండలం ఎర్రయి గూడెం గ్రామ ప ంచాయ తీ కార్యాలయం దగ్గర తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రయి గూడెం సర్పంచ్. వూకే. రమేష్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమం లో తెలంగాణ విమోచన ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు నిజం నిరంకుశ పాలన కు వ్యతిరేకం గా పోరాడిన ఉద్యమకారుల సేవలను గుర్తుచేసుకుంటూ వారికి నివాళులు అర్పించారు అనంతరం జండా ఆవిష్క రణ జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ ఇస్లావత్. నరేష్ పాల్గొని తెలంగాణ ప్రజలు నిజం పాలన నుండి ఎలా విముక్తి పొందారు అనే దాని గురించి మాట్లాడారుఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు వార్డ్ మెంబెర్స్ లక్షి నారాయణ.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని ఎంపిక



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మినీ స్టేడియంలో★ ఈ నెల 18 నుండి 20 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి సబ్–జూనియర్ (అండర్–15) సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ బాలికల విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎ. యుగేశ్వరిని ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము.గత నెలలో సుద్దపల్లి గురుకుల పాఠశాలలో జరిగిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎ. యుగేశ్వరిని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య గురువారం పాఠశాలలో అభినందించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి, ఉత్తమ ప్రతిభను చాటలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనికేత్ తదితరులు పాల్గొన్నారు.

# రవన్న జన్మదిన వేడుకల్లో యువత జోష్.. కేశంపేటలో హోరెత్తిన నినాదాలు



**కేశంపేట, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. రవన్నకు శుభాకాంక్షలు తెలుపుతూ చేసిన నినాదాలతో కేశంపేట మార్మోగింది.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి రవీందర్ యాదవ్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానుల సమక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను రవీందర్ యాదవ్ కట్ చేశారు. కేక్‌ను అభిమానులు, కార్యకర్తలకు పంచిపెట్టి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,,, రవీందర్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో మరింత కాలం కొనసాగుతూ ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు. ఆయన నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.వేడుకల సందర్భంగా అభిమానులు రవీందర్ యాదవ్‌కు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హైకోర్టు కాలనీ డివిజన్‌లోని శాంతినగర్ చౌరస్తా మరియు భూలక్ష్మి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విమోచన దినోత్సవ వేడుకల్లో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:“తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరుల త్యాగాలను మనమందరం స్మరించుకోవాలి. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలు, ధైర్యం మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలి. మన చరిత్రను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి , హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, హైకోర్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహా, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, మహిళా నాయకులు పార్వతి, సుజాత, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీత, నాయకులు సైదమ్మా, నాయకులు జనార్దన్, లక్ష్మణ్, జంగా రెడ్డి, విష్ణు,బాలు,భరత్, హిరితిక్ ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి ప్రజా పాలన: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్‌నగర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పిస్తూ షాద్‌నగర్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో, తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే నిజాం పాలన అంతమైందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐక్యంగా పోరాడి హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనానికి మార్గం సుగమం చేశారని గుర్తుచేశారు.తెలంగాణ జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను ప్రజా పోరాట దినంగా గుర్తించాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆర్డీవో సరిత, ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగయ్య, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందమోహన్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, కాంగ్రెస్, జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పాలక వర్గాలపై బలమైన పోరాటాలు నిర్మించాలి






**నిజామాబాద్ రూరల్ సిరికొండ , సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పాలక వర్గాలపై బలమైన పోరాటాలు నిర్మించాలి★ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపును ఇచ్చారుగడ్కోల్ లో మూడవ రోజు జరుగుతున్న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో అయన మాట్లాడుతుకేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజల పట్ల తీవ్రమైన పన్నులను పెంచుతు అధిక భారం వేస్తు పెట్టుబడిదారులకు లాభలు చేకూరుస్తున్నాడన్నారు. నోట్ల రద్దుతో నోట్ల రద్దుతో నల్లధనం బయటికి వస్తుందా అనే పేరుతో ప్రజల డబ్బులు అంతా బ్యాంకులకు వచ్చేలా కుట్రలు పడ్డాడు అన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల పేదలు మరింత పేదలుగా సంపన్నులు మరింత సంపన్నులుగా మారి అన్నము రామచంద్రానాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆయన ఆ బాధ వ్యక్తం చేశారు. సెంట్రల్ జిఎస్టి స్టేట్ జిఎస్టి అంటూ జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద పన్నులతో చావబాది మరింత అగాధములోకి నెట్టాడన్నారు. నగదురహితం అంటూ యూపీఐ నగదు రహిత లావాదేవీల పేరుతోనే ప్రజలకు అలవాటు చేసి నిసిగ్గుగా ప్రస్తుతం యుపిఎస్ లావాదేవీల చెల్లింపులు పై కూడా పన్నులు విధిస్తూ కొత్తగా నిర్ణయం తీసుకోవడం కేంద్ర ప్రభుత్వం ధ్వంధ్వ నీతికి నిదర్శనం అన్నారు. జూపే చెల్లింపులపై పన్నులు విధించడంతో చిరు వ్యాపారులు ఉద్యోగులు, మధ్యతరగతి వర్గం ప్రజానీకం, పేదలు తీవ్రంగా నష్టపోయి పేదవారిగా మారే అవకాశం ఉందన్నారు. రైతంగం ఢిల్లీ వేదికగా పోలీసు యంత్రం ధ్వారా ఉక్కు పాదంతో అణిచివేశారన్నారు,. మోడీ ప్రభుత్వం ఇలాగే ప్రవర్తిస్తే ప్రజాఉద్యమలతో తగిన బుద్ధి చెప్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపారు అన్నారు. కేసీఆర్ చేసినట్టుగా కాంగ్రెస్ రైతులకు ఏమాత్రం చేయడం లేదు అన్నారు. భరోసా ను రైతులకు ఇవ్వడంలో మీనా వేశాలు లెక్కిస్తున్నారు. పోడుభూముల విషయం లో హక్కులు కల్పిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు సంగటితం అయి పాలక వర్గాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉన్నదని వారన్నారు. బలమైన పోరాటాలు వస్తేనే ప్రజల మౌలికమైన సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అన్నారు. కార్యక్రమంలో మూడవ రోజు ఫస్ట్ క్లాస్ "భూగోళ చరిత్రను " CPI(ML) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, "కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక " ను జీ భార్గవ్ గారు బోధించారు. కార్యక్రమం లో సెక్రటేరియట్ సభ్యులు కెచ్చల రంగయ్య,కట్ట రమా ,వి ప్రభాకర్ ,వి కృష్ణ,చిన్న చంద్రన్న ఎం కృష్ణ,సూర్యం,హన్మేశ్,SL పద్మ,రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ ,బి రాము,జి రామయ్య,cy పుల్లయ్య, నందిరామయ్య, జిల్లా నాయకులు,ఆర్ రమేష్ బి దేవరం,నాయకులు ఆర్ దామోదర్,బి బాబన్న కిషోర్ రమేష్, రమ ,సత్తెమ్మ,పుష్ప,జమున,లావణ్య తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక భావంతో ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు.



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**
వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఆధ్యాత్మిక భావంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్యలు విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విరాట్ విశ్వకర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుంచి విశ్వకర్మలు తమ అపారమైన నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.కళలు, చేతివృత్తులు, నిర్మాణ రంగం తదితర రంగాల్లో విశ్వకర్మలు అందిస్తున్న సేవలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ వృత్తి నైపుణ్యాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విశ్వకర్మల కృషి, నైపుణ్యం, సేవలను గుర్తించి గౌరవించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సమాజ నిర్మాణం, అభివృద్ధిలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని అన్నారు. తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మలు అభినందనీయులని తెలిపారు. నిర్మాణాలు, కళలు, వివిధ చేతివృత్తుల అభివృద్ధిలో ప్రాచీన కాలం నుంచి విశ్వకర్మలు అందించిన సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు.విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సంప్రదాయ వృత్తులను పరిరక్షించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో విశ్వకర్మలు తరతరాలుగా అందిస్తున్న సేవలు, వారి వృత్తి నైపుణ్యం, కళా ప్రతిభ ఎంతో గొప్పవని అన్నారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి అవసరమైన సేవలను అందిస్తున్న విశ్వకర్మల నైపుణ్యాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను విశ్వకర్మలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సామాజిక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి , జిల్లా అధికారులు, బీసీ కమ్యూనిటీ సంఘ నాయకులు కాపర్తి వెంకటాచారి, వారాధి సత్యనారాయణ, నామోజు గోవిందాచారి, ఎలగందుల రామాచారి, అంబుల రామాచారి, బి. సాంబయ్య, ఎస్. కృష్ణమాచారి, పొడిచేటి వెంకటాచారి తదితర ప్రముఖులు, వివిధ వృత్తులకు చెందిన కళాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షాబాద్‌లో వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**షాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**
విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలోని లక్ష్మీదేవి (కాళీమాత) ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు, గాయత్రి విశ్వకర్మ హోమం నిర్వహించి భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.అనంతరం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో షాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా పూజలు, ర్యాలీతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విశ్వకర్మ సమాజం ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు, సభ్యులు, యువత, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# శామీర్‌పేట ప్రభుత్వ ఐటీఐలో ఘనంగా స్నాతకోత్సవం.....

**శామీర్‌పేట్ట్లి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**
ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) షామీర్‌పేటలో స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ధ్రువపత్రాలను అందజేశారు. ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రీస్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువత సాంకేతిక నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకుని అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామిక రంగానికి అవసరమైన నైపుణ్యాలను అందించడంతో పాటు యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఐటీఐలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడం ద్వారా పరిశ్రమల్లో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు.కార్యక్రమానికి ఉపాధి, శిక్షణ శాఖ ఉప సంచాలకులు పి. నరసయ్య, సహాయ సంచాలకులు కె.వి. చంద్రశేఖర్, ప్రాంతీయ ఉప సంచాలకులు (అప్రిల్) బి. సీతారాములు, ఎస్సీ అభివృద్ధి అధికారి, టీజీఓల అధ్యక్షులు జి. వినోద్ కుమార్, డీఆర్డీఓ ఎం. శంభశివరావు, టీజీఓ కార్యదర్శి ఎ. కురుమూర్తి, ప్రాంతీయ ఉప సంచాలకుల కార్యాలయ శిక్షణాధికారి టి. సాయిబాబా తదితరులు హాజరయ్యారు.షామీర్‌పేట ప్రభుత్వ ఐటీఐ శిక్షణాధికారి డి. రవీందర్, సూపరింటెండెంట్ ఎం. వెంకట రాజు, సీనియర్ అసిస్టెంట్ ఎస్. షిర్లీ, సహాయ శిక్షణాధికారి బి. విజయలక్ష్మి , డేటా ఎంట్రీ ఆపరేటర్లు డి. మౌనిక, డి. పవిత్ర, సహాయ శిక్షణాధికారి బి. సరళ, కార్యాలయ సహాయకులు డి. నవీన్, ఏటీసీ మాస్టర్ ట్రైనర్ డి. రాజాబాబు, ట్రైనర్లు ఎల్. కుమార్, వి. గణేష్, ఈ. తనూజ పాల్గొన్నారు.ఐటీఐ ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆరు బహుళజాతి కంపెనీల ప్రతినిధులు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉన్న పారిశ్రామిక, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ



**షాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దూరి మానయ్య ఆధ్వర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మానయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాల ఆనందంగా ఉందన్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవడంతో పాటు, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు కూతురు మహేందర్, లంబడి రాము,దాదే మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం - ఘనంగా ఊరేగింపు



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఎల్బీనగర్ మన్సూరాబాద్ స్వర్ణకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద నిర్వహించిన విశ్వ సృష్టికర్త శ్రీమద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ ఊరేగింపు కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన భక్తిశ్రద్ధలతో కూడిన ఊరేగింపులో పాల్గొని, విశ్వకర్మ సమాజ సభ్యులు, నిర్వాహకులు మరియు భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ...విశ్వకర్మ భగవానుడు విశ్వ సృష్టికర్తగా, సృజనాత్మకతకు, నైపుణ్యానికి, శ్రమకు ప్రతీకగా నిలుస్తున్నారు. మన సమాజ నిర్మాణంలో చేతివృత్తులు, కళలు, నైపుణ్యాలు కలిగిన కార్మికులు, శిల్పులు, స్వర్ణకారులు మరియు వృత్తి నిపుణుల పాత్ర ఎంతో గొప్పది. విశ్వకర్మ జయంతి సందర్భంగా మన సంప్రదాయ వృత్తులను గౌరవించడంతో పాటు, వాటిని భావితరాలకు అందించే బాధ్యత కూడా మనందరిపై ఉంది. ఆధునిక కాలంలో వృత్తి నైపుణ్యాలకు మరింత ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో విశ్వకర్మ సమాజం యువత విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో స్వర్ణకార ఐక్యవేదిక నిర్వాహకులకు, విశ్వకర్మ సమాజ పెద్దలకు, యువత మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ను సన్మానించిన రావుట్ల సర్పంచ్, ఉపసర్పంచ్,విడిసి



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ను రావుట్లకు గ్రామ సర్పంచ్ కోడిగేల రాజు,మరియు ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ ,విడిసి చైర్మన్ ఇ రమేష్ ,విడిసి సభ్యులు సన్మానించారు సిరికొండ మండలం లోని గడ్కోల్ లో జరుగుతున్న CPI(ML) మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో పాలొనడానికి వచ్చిన సందర్భంగా ఐదుసార్లు గెలిచిన ప్రజల మనిషి, ఆదర్శ, మాజీ ఏమ్ ఎల్ ఎ గుమ్మడి నర్సయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోట రాజన్న, ఆర్ దామోదర్, బి బాబన్న, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక, చారిత్రక అంశాలపై అవగాహన అవసరం....



**నేరేడ్ మెట్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** అంశాలపై అవగాహన కల్పించేందుకు విస్తృతోప న్యాసాలు నిర్వహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ నుంచి విచ్చేసిన కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాండ్యా నాయక్ 'ఫైనాన్షియల్ మార్కెట్స్' అంశంపై విద్యార్థులకు విస్తృతంగా వివరించారు.ఆర్థిక మార్కెట్ల తీరుతెన్నులు, వాటి ప్రాధాన్యత, ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావం తదితర అంశాలను విద్యార్థులకు వివరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బండి రాజు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం నుంచి విచ్చేసిన చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.వి. పవన్‌కుమార్ 'మరాఠా సామ్రాజ్య ఆవిర్భావం–విస్తరణ' అంశంపై విస్తృతోపన్యాసం ఇచ్చారు. మరాఠా సామ్రాజ్య ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, అనంతర విస్తరణ, చారిత్రక పరిణామాలను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ మల్లిక, అధ్యాపకురాలు వనజ, చరిత్ర విభాగాధిపతి ఆచార్య తుడి వెంకటరెడ్డి, డాక్టర్ మీనయ్యతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**వికారాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా నవాబుపేట: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నవాబుపేట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు తెలంగాణ చరిత్రను స్మరించుకున్నారు. ఆపరేషన్ పోలో నేపథ్యంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చొరవతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని నాయకులు పేర్కొన్నారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఐటీ సెల్ కో–కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, దళిత మోర్చా, పారిశ్రామిక అభివృద్ధి కమిటీ సభ్యుడు గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచులు ధీరత్ రెడ్డి, మహేందర్, మండల ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, మండల కార్యదర్శులు రవి, విజయ్, సీనియర్ నాయకులు మల్లేశం, రామ్ రెడ్డి, నర్సింలు, కృష్ణారెడ్డి, లక్ష్మణ్, రవీందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రవి, మధుసూదన్ రెడ్డి, మానేయ రమేష్, మహేందర్, గౌస్, ఆంజనేయులు తదిత

## బతుకమ్మ ఘాట్ గా పునరుద్ధరించేందుకు భూమి పూజ



**శంషాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** గ్రామంలోని అతి పురాతనమైన గాడు బావిని బతుకమ్మ ఘాట్‌గా పునరుద్ధరించేందుకు గురువారం గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చారిత్రక గుర్తింపుగా ఉన్న గాడు బావిని అభివృద్ధి చేసి, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా అందంగా బతుకమ్మ ఘాట్‌గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీరటి మహేష్, వార్డు సభ్యులు చౌట రాజు, కనకమామిడి విష్ణు, బుర్కుంట నాగరాజు, పర్వతం వినోద్, కాంగ్రెస్ నాయకులు తొంట అశోక్, గూడెపు లక్ష్మణ్, పులిమామిడి శ్రీకాంత్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే తెలంగాణ అభివృద్ధి: శ్రీనివాస్ ముదిరాజ్



**వికారాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** వికారాబాద్: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు.వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో ఉద్యమకారులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లేశం, సభ్యులు పాపిరెడ్డి, రంగారెడ్డి, వట్టం నర్సింహులు, పాండురంగారెడ్డి, ప్రభాకర్, రాజు నాయక్, రమేష్ నాయక్‌తో పాటు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఏన్కూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.

**ఏన్కూర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఏన్కూరు ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 225/2025 కు సంబంధించి 2026–27 సంవత్సరం నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి ఇస్లావత్ నరసింహ, ప్రధాన కార్యదర్శి పదవికి బానోతు రమేష్, కోశాధికారి పదవికి ఎమ్మెస్ గోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా ఎలుగోటి అశోక్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా భానోత్ గోపికృష్ణ, ప్రచార కార్యదర్శులుగా వినోద్ కుమార్, ధరావత్ రాము, కార్యవర్గ కార్యదర్శులుగా సాయి లక్ష్మణ్, గుగులోత్ మజీలాల్, గౌరవ సలహాదారులుగా బాలబత్తుల శివకుమార్, జాయింట్ సెక్రటరీగా కాటేపల్లి చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఐక్యతను కాపాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఏన్కూరు మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రజలకు మరియు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తామని పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సభ్యులందరి సహకారంతో ముందుకు సాగుతామని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు భావసింగ్, ఠాగూర్, గోపి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.





## గిరిజనుల సమస్యలను జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన సేవాలాల్ సేన నాయకులు.



**ఏన్కూర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలోని గిరిజనుల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమం తదితర అంశాలపై సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా నాయకులు జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా వినోద్ కుమార్ రాథోడ్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వివరించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గిరిజనుల సమస్యలకు సంబంధించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సేవాలాల్ సేన నాయకులు కోరారు. ఇటీవల సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఏర్పాటు కావడం పట్ల జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందనలు తెలిపారు. గిరిజన సమాజ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పనిచేయాలని, గిరిజనుల హక్కులు మరియు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులకు సూచించారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గిరిజనుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా నాయకులు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గిరిజనుల సమస్యలను తెలుసుకుని, వాటిని సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్, భుక్యా సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.గిరిజనుల సమస్యలపై జాతీయ స్థాయిలో సంబంధిత అధికారుల దృష్టిని ఆకర్షించేలా భవిష్యత్‌లో కూడా సేవాలాల్ సేన తరపున కార్యక్రమాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

## ఎమ్మెల్యే మర్రి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు....మాజీ కార్పొరేటర్ నిరుగొండ, చిన్న యాదవ్




**మల్కాజిగిరి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, చిన్న యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు పోలీసులను కలిసి ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 22ఏ నిషేధిత జాబితాలోని ప్రభుత్వ భూమిని నిబంధనలకు విరుద్ధంగా అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన అంశంపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి గతంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆ ఫిర్యాదు నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన సబ్ రిజిస్ట్రార్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకుని సస్పెండ్ చేసిందని పేర్కొన్నారు.అయితే సదరు అధికారిని ప్రస్తావిస్తూ ఎమ్మెల్యేపై వ్యక్తిగతంగా నిరాధార ఆరోపణలు చేస్తూ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధి ప్రతిష్ఠను దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేస్తున్న వారిపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్న యాదవ్, నీలం సతీష్, ఉస్మాన్, ఉపేందర్, సుధాకర్ పటేల్‌బాబు, ఇస్మాయిల్, కె. శ్రీకాంత్, శ్రీకాంత్ యాదవ్, జంగరాజు, ఎస్. శ్రీకాంత్, శ్రీధర్, రాంబాబు, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, వహీద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**గజ్వేల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీలోని బ్రహ్మంగారి గుట్టపై వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్యాహవచనం, విశ్వకర్మ పరమాత్మకు షోడశోపచార పూజలు, పంచ యజ్ఞగుండాలతో విశ్వకర్మ యజ్ఞం నిర్వహించారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామికి, మహామాయ (మమ్మాయి) దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, శ్రీనివాస చారి మాట్లాడుతూ బ్రహ్మంగారి గుట్ట ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందన్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తుల కోరికలు నెరవేరుతున్నాయనే విశ్వాసంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వస్తున్నారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగ్ రావు, కౌన్సిలర్లు ఈ మహోత్సవానికి హాజరై విశ్వకర్మ భగవాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మలకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు మాజీ చైర్మన్ రాజమౌళి కార్యక్రమానికి పదివేల విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తమ సంఘ సభ్యులు తోడ్పాటును అందిస్తున్నారని శ్రీనివాస చారి పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించి దేవాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్ తో పాటు ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కొండ శ్రీనివాస చారి, ఉపాధ్యక్షుడు గడియారం స్వామి చారి, కోశాధికారి గడియారం నాగరాజు చారి, ప్రధాన కార్యదర్శి అరుణోజు లక్ష్మీ నరసింహ చారి, ప్రచార కార్యదర్శి , అరుణోజు శ్రీనివాసచారి మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటాచారి ఉపాధ్యక్షులు వెంకటేశం చారి, ప్రధాన కార్యదర్శి విఠలాచారి తో పాటు ఆలయ నిర్వాహకులు, విశ్వకర్మ సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవ్వగూడ అభివృద్ధికి రూ.3.30 కోట్లతో డబుల్ రోడ్డు



**శంషాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శంషాబాద్ దొడ్డి నుంచి కవ్వగూడ గ్రామం వరకు రూ.3.30 కోట్ల నిధులతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కవ్వగూడ ప్రజలు సమన్వయంతో ముందుకు సాగి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు రమేష్ యాదవ్, బాలు ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ తన్వీరాజు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా అంతర్రాష్ట్ర సైబర్ మోసాల నెట్‌వర్క్ ఛేదన



**హన్మకొండ్లి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా జరు గుతున్న సైబర్ మోసాలకు సహకరిస్తున్న అంతర్రాష్ట్ర నేర నెట్‌వర్క్‌ను వరంగల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో 22 మందిని అరెస్ట్ చేసి, 216 బ్యాంకు పాస్ బుక్‌లు, వాహనాలు, సిమ్ కార్డులు, డిజిటల్ పరికరాలు, ఇతర కీలక ఆధారాల ను స్వాధీనం చేసుకున్నా రు. దేశవ్యాప్తంగా 185 సైబర్ నేర లింకులను పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా ఒడి శా, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లోనూ పోలీసులు చర్యలు చేప ట్టారు. వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ నంబర్ 29/2026, ఆజంజాహీ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ నంబర్ 672/2026 కేసుల దర్యాప్తులో ఈ నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. నిందితులు సైబర్ మోసాల ద్వారా వచ్చిన నగదును మళ్లించేందుకు మ్యూల్ బ్యాంక్ ఖాతాలు, బ్యాంకింగ్ వివరాలు, సిమ్‌కార్డుల ను సమకూర్చి, నిర్వహించి దుర్వినియోగం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.వరంగల్ డీసీసీ బ్యాంక్ నుంచి అందిన సమాచారం తో, ఖాతాదారుల ప్రకటిత ఆదాయ వనరులతో పోలిస్తే భారీగా లావాదేవీ లు జరుగుతున్న అనుమా నాస్పద ఖాతాలపై పోలీ సులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో స్థానిక ఏజెంట్లు, మ్యూల్ ఖాతాదారులు, ఖాతాలను నిర్వహించే వ్యక్తులు, మధ్యవర్తులు, రవాణాదారులతో కూడిన వ్యవస్థ ఉన్నట్లు తేలింది.నిందితులు ప్రధానమంత్రి ముద్రా యోజన ద్వారా రూ.50 వేల రుణం ఇప్పిస్తామని అమాయకులను నమ్మించేవారు. వారి మాట లు నమ్మిన బాధితులు డీసీసీబీ నక్కలగుట్ట శాఖ తో పాటు వివిధ బ్యాంకు ల్లో ఖాతాలు తెరిచి, పాస్ బుక్‌లు, ఏటీఎం కార్డులు, పాన్ వివరాలు, అనుసం ధానిత సిమ్‌కార్డులను ఒక్కో ఖాతాకు రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు కమిషన్‌కు అప్పగించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఖాతాలను సైబర్ మోసాల ద్వారా వచ్చిన నగదును బదిలీ చేసేందుకు వినియో గించినట్లు పోలీసులు గుర్తించారు. కేసులో మరిం త లోతైన దర్యాప్తు కొన సాగుతోందని, ఇతర రాష్ట్రాల్లోని సైబర్ నేరాల తో ఉన్న సంబంధాలను కూడా పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పోలీసు ఉద్యోగార్థులకు స్క్రీనింగ్ టెస్ట్



**హన్మకొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెంది న ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత పోలీసు పరీక్షల కోచింగ్ కోసం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతు న్నట్లు పేర్కొన్నారు.సెప్టెంబర్ 20, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్క్రీనింగ్ టెస్ట్ జరుగుతుంది. అభ్యర్థులు ముందుగా గూగుల్ ఫామ్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలి.పరీక్షా కేంద్రాలు:వరంగల్–సీకేఎం కాలేజీ, దేశాయిపేట; హనుమకొండ–ఎస్‌వీఎస్ కాలేజీ, రామారం; జనగామ–సీజేఐటీ ఇంజినీరింగ్ కాలేజీ, యశ్వంతపూర్ క్రాస్‌రోడ్; పరకాల–ప్రభుత్వ జూనియర్ కాలేజీ; నర్సంపేట–బీఐటీఎస్ కాలేజీ, లక్నేపల్లి.అభ్యర్థులు https://forms.gle/eD2E5jNfiebo5prG8 ద్వారా నమోదు చేసు కోవాలని నిర్వాహకులు సూచించారు

# పాము కాటు తృటిలో తప్పిన ప్రమాదం



**ఇల్లందు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** టేకుల పల్లి మండలంకొప్పురాయి పంచాయతీ కొప్పురాయి గ్రామం లో గోగ్గల సౌజన్య అనే యువతి కి రాత్రి పాము కాటు కి గురైన్ది అప్రమత్తం ఐనా కుటుంబసభ్యులు హుటాహుటిన ముత్యాలంపాడు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసు కెళ్ళేరు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు తక్షణమే డాక్టర్ స్పందిచి మెరుగైన వైద్యం అందించారు

# మోదీ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి



**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ సీనియర్ నాయకుడు ఈసం రాకేష్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ డివిజన్‌లో ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయంలో మోదీ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ దుర్గా వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ప్రధాని జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని ఈసం రాకేష్ తెలిపారు. సమాజంలోని వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనకల్ గ్రామపంచాయతీలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను స్మరించుకుంటూ, స్వేచ్ఛా సమాజ నిర్మాణం కోసం నాటి పోరాట యోధులు చేసిన త్యాగాలను కొనియాడారు. ప్రజలంతా ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, గ్రామ పెద్దలు గుణపనేని సుధాకర్ రావు, మొర్ల శ్రీను, యార్లగడ్డ రమేష్, పోటు వెంకటేశ్వర్లు, నందమూరి సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, మీసేవ కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ పాలకవర్గం మరిదు శేషు, షేక్ మేర సాహెబ్, యార్లగడ్డ కుమారి, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దోనూర్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**మిడ్జిల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** మిడ్జిల్ మండలం దోనూర్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రాంతం స్వేచ్ఛను సాధించేందుకు జరిగిన పోరాటాన్ని, నాటి ఉద్యమకారుల త్యాగాలను పలువురు గుర్తుచేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,, తెలంగాణ విమోచన దినోత్సవం ప్రజల చరిత్రలో ప్రత్యేకమైన రోజని పేర్కొన్నారు. నాటి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామ యువకులు చేన్న పాండు, మంగనూరి రాము, మట్ట శ్రీను, తుమ్మల కిరణ్, ఆవుల మల్లేష్, పంచాయితీ సిబ్బంది రాములు, నాగయ్య, జంగయ్య, మన్సూర్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# హనుమకొండ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





**హనుమకొండ , సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధా ల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రై జాతీయ జెండాను ఆవి ష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ గీతం తో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర, హనుమకొండ జిల్లా అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమా లపై ప్రగతి నివే దికను సందేశం ద్వారా వివరించా రు. తెలంగాణ అమరవీరు ల స్థూపం వద్ద అమర వీరులకు నివాళులర్పించా రు.కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కుడా చైర్‌పర్సన్ గుండు సుధా రాణి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి, కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, డీఆర్వో శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం





**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భుజంగ రావు హాజరై,భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.విశ్వ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు,విశ్వకర్మ కుల సంఘాల ప్రతినిధులు,వివిధ కుల సంఘాల నాయకులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సానుభూతి కాదు.. అవకాశాలు,ఆత్మగౌరవం,సాధికారత కల్పించాలి

**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**

సెప్టెంబర్ 17ను సేవా దినంగా భావిస్తూ,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగులు,వయోవృద్ధులకు సహాయక పరికరాలు అందించడం ఎంతో అర్థవంతమైన కార్యక్రమమని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో దివ్యాంగుల సంక్షేమం,సాధికారతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.దివ్యాంగులకు సానుభూతి కాదు..అవకాశాలు,అందు బాటు,గౌరవం,సాధికారత అవసరమని ఎంపీ స్పష్టం చేశారు.సహాయక పరిక రాలు వారి స్వాతంత్ర్యం,ఆత్మవిశ్వాసం,ఆత్మగౌరవానికి సాధనాలని పేర్కొన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రూ.2.10 కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు 1,000 మంది



దివ్యాంగులు,వయోవృద్ధులకు వివిధ రకాల సహాయక పరికరాలు అందించడం ద్వారా ప్రయోజనం చేకూరనుందని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో 19 రకాల సహాయక పరికరాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ కి ఎంపీ అర్వింద్ ధర్మపురి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహాయం మరింత చేరువ అవుతోందన్నారు.నిజామాబాద్ నార్త్,ఆర్మూర్,బోధన్,జగిత్యాల కోరుట్ల ప్రాంతాల్లో ఇప్పటికే సుమారు 1000 మంది దివ్యాం



గులను గుర్తించామని,మిగిలిన అర్హుల గుర్తింపు ప్రక్రియను కూడా కొనసాగిస్తామని తెలిపారు.మారుమూల గ్రామాల్లో ఉన్న అర్హులెవరూ ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,స్రవంతి రెడ్డి,ప్రమోద్,కార్పొరేటర్లు నాగొల్ల లక్ష్మీనారాయణ,వైష్ణవి సుధా,జ్యోతి మురళి,ప్రసూన శ్రీనివాస్ రెడ్డి,మహిళా శిశు వికలాంగుల శాఖ జిల్లా అధికారి సౌందర్య,అలింకో ప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రోశయ్య కుటుంబానికి ఆపన్నహస్తం.

**మహబూబాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**

సుపత్రుల పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్ట్ గండమాల రోశయ్య కుటుంబానికి కురవి టీయూడబ్ల్యూఐజేయూ జర్నలిస్టులు అండగా నిలిచారు. రోశయ్య కుటుంబ పరిస్థితిని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్‌ల దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందేలా చేశారు.కురవి మండలం పెద్దతండలో ఉన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు జర్నలిస్టులు కలిసి రోశయ్య కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించారు. అదే విధంగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందుకు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్కు కూడా రోశయ్య కుటుంబ పరిస్థితిని వివరించారు.జర్నలిస్టుల విజ్ఞప్తికి స్పందించి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రూ.5,000, అదేవిధంగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు రూ.2,500, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్



రూ.2,500 మొత్తం ఫోన్ పే ల ద్వారా పంపిస్తామని చేప్పారు.ఈ సందర్భంగా కురవి టీయూడబ్ల్యూఐజేయూ జర్నలిస్టులు సురేష్, బేతమల్ల సహదేవ్, వీరన్న, మహేష్, దేవేందర్ లు సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సినియర్ నాయకులు అయిలి నరహరి, గౌడ్ బోడ శ్రీను నాయక్ బాధే నాగన్న నరేష్ శంకర్ తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్రజెండా నాయకత్వంలో రైతాంగ సాయుధ పోరాటం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**

యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో గురువారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సభఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోడ సామిల్ హాజరై మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం,ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని అని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరల భూస్వాముల దోపిడీ దౌర్జన్యానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, గ్రామంలో ఉన్న భూములు దున్నేవానికే భూములు దక్కాలని కామ్రేడ్ కృష్ణమూర్తి నాయకత్వాన జరిగిన పోరాటంలో చింతపట్ల గ్రామంలో కూడా కామ్రేడ్ పిరాటి శివయ్య ,మస్కు మదర్ బురుజు కింది మల్లయ్య, కొండ చంద్రారెడ్డి, రాజా రావుల రామస్వామి,తెలంగాణ సాయుధ రైతన్న పోరాటంలో గ్రామంలో ముఖ్య పాత్ర పోషించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన 4,500 మంది తమ ప్రాణాలు అర్పించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అన్నారు.3,000



గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా 10 లక్షల ఎకరాలు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.ఏ సంబంధం లేని బిజెపి పార్టీ చరిత్రను వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గ్రామంలో యువత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంచాల మండలం మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ,జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్ ,మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, డి పెద్దులు తావునాయక్ ,కే జగన్ ,అర్చన పద్మ, కుమార్ ,నాట్య మండలి మండల కార్యదర్శి విభూషణ్, శాఖ కార్యదర్శిలు సిహెచ్ సత్యం,కుంటూర గిరి కాంత్, పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కాయితి యాదగిరి రెడ్డి,అర్చన నరసింహ,గ్రామ ఉపసర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి,10వ వార్డు సభ్యులు శివలీల గణేష్,7వ వార్డు సభ్యుడు కొండ్రు భాస్కర్, మచ్చ జంగయ్య ,కే రమేష్ ఎం రాములు,కె యాదగిరి,కొండ్ర శీను,కె కుమార్, అర్చన,రమేష్ ,కొట్టమల్ల శ్రీశైలం,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# వరంగల్ నగరాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహకారం

**హనుమకొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** వరంగల్ నగర సమగ్రాభి వృద్ధికి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపట్ట నున్న వివిధ ప్రాజెక్టులపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధు ల బృందం గురువారం హనుమకొండలో పర్యటిం చింది. కుడా కార్యాలయం లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న తదితర అధికారులతో సమావేశమైంది.వరంగల్ నగరంలో చేపట్టనున్న మల్టీ లెవల్ కార్ పార్కింగ్, సెంట్రల్ ప్లాజా, రోప్‌వే, సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్, సమగ్ర స్టార్మ్ వాటర్ డ్రైనేజీ తది తర ప్రాజెక్టులపై చర్చించా రు. ప్రాజెక్టుల డీపీఆర్‌లు, అమలు గడువులు, రుణ సహాయానికి అర్హత తది తర అంశాలను పరిశీలిం చారు. తెలంగాణ పట్టణా భివృద్ధి కోసం ప్రతిపాదిం చిన 300 మిలియన్ అమె రికన్ డాలర్ల ప్రపంచ బ్యాం కు రుణంలో 70 శాతం ప్రపంచ బ్యాంకు, 30శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఉండేలా ప్రతిపాదించినట్లు అధికారులు తెలిపారు.



వరంగల్ చారిత్రక, వారస త్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని హెరిటేజ్, పర్యాటక రంగాల అభి వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల ని ప్రపంచ బ్యాంకు ప్రతి నిధులు సూచించారు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ జయంతి వేడుకలు.

**ఏన్కూర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** విశ్వకర్మ భగవానుడి జయంతిని పురస్కరించుకుని ఏన్కూర్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ పతాకాన్ని మండల అధ్యక్షులు అత్తులూరి కోటా చారి ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ భగవానుడి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సృష్టికి రూపకల్పన చేసిన దైవశిల్పిగా విశ్వకర్మ భగవానుడిని ఆరాధిస్తామని తెలిపారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో విశ్వబ్రాహ్మణ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.విశ్వబ్రాహ్మణుల ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు తమ సంప్రదాయ వృత్తులు, కళలు, నైపుణ్యాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. యువత విద్యతో పాటు ఆధునిక సాంకేతిక రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.అనంతరం ఏనుకూరు



ప్రధాన సెంటర్లో విశ్వబ్రాహ్మణుల అంతా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బాలాబత్తుల శివ కుమార్, బండపల్లి బ్రహ్మచారి, రుద్రాక్షల నాగాచారి, కృష్ణ, కృష్ణమాచారి, వెంకటాచారి, కోటా చారి, నాగేశ్వరరావు, వెంకట నరసయ్య, లింగా చారి, ప్రకాష్, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించారంటూ పోలీసులకు ఫిర్యాదు

**మర్కుక్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించేలా, అలాగే సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారంటూ మురుసు భాస్కర్‌రెడ్డి పై దళిత సంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మొండి రమేష్ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్, రాజ్యాంగం, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలేలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించే ప్రయత్నాలను సహించబోమని రమేష్ మాదిగ హెచ్చరించారు. శాంతియుతంగా, చట్టపరమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎలకంటి రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు



ఇసకంటి బాబు మాదిగ, సీనియర్ నాయకులు పొన్నాల కుమార్, మర్కుక్ గ్రామ ఉప సర్పంచ్ కర్రోళ్ల నర్సింలు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యాంసుందర్, నవీన్, కిష్టయ్య, అనీల్, హరి, రాజు, సాయి, రామచంద్రం, శివ, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

**నిజామాబాద్ , సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన,జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని వివరించారు.ఈ వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,అదనపు కలెక్టర్ భుజంగరావు,అదనపు డీసీపీ శుభం నగ్రాలే,డీఆర్ఓ గీత,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,మాజీ



ఎమ్మెల్సీ ఆర్కెల నర్సారెడ్డి,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్,నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి,అన్ని శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది,ప్రజలు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే హెచ్ఐవి నివారణ

**నిజామాబాద్ , సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** గురువారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమస్త ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందంతో హెచ్ఐవి పై అవగాహన కొరకు ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ప్రారంభించి అదనపు కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ....అవగాహనతోనే హెచ్ఐవి వ్యాప్తిని నివారించవచ్చని ఇలాంటి పల్లె సుద్దుల కార్యక్రమాల ద్వారా ప్రజలకు చెప్పి విషయాలని తొందరగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమము జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు రోజు రెండు షోలు నిర్వహిస్తున్నామని ముఖ్యంగా ఈ కార్యక్రమంలో యువతను ఎక్కువగా పాల్గొనే విధంగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భార్గవి,డిపిఎం



సుధాకర్,CSO నవీన్,సహాయోగి సమత,జనం పాట కళాబృందం అలాగే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పనులను నిర్ణీత సమయంలోగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని కీసర డివిజన్ ఆర్డీఓ నల్ల వెంకట్‌రెడ్డి అధికారులకు, బీఎల్ఓలకు సూచించారు. శామీర్‌పేట్ మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ పనుల పురోగతిని పరిశీలించేందుకు గురువారం శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో బీఎల్ఓలు చేపడుతున్న ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల పరిశీలన, సంబంధిత సమాచార సేకరణ తదితర అంశాలపై ఆర్డీఓ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అవసరమైన సందర్భాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని సంబంధిత సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా పనులు నిర్వహించాలని తెలిపారు.క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, అధికారులు, బీఎల్ఓలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ఎస్ఐఆర్ పనులను మరింత సమర్థవంతంగా పూర్తి చేయవచ్చని ఆర్డీఓ నల్ల వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో శామీర్‌పేట్ తహసీల్దార్ చిల్లా శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్, ఎస్ఐఆర్ ట్రైనర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ - గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ , సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** వికారాబాద్: తెలంగాణ ప్రజలు రాచరిక, భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా సాగించిన సాయుధ, రైతాంగ పోరాటాల ఫలితంగానే నేటి ప్రజాస్వామ్య స్వేచ్ఛ సాధ్యమైందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం వికారాబాద్ కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అణచివేత, వెట్టిచాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ ఎందరో యోధులు ప్రాణత్యాగాలు చేశారని ప్రసాద్ కుమార్ గుర్తుచేశారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందన్నారు. ఆనాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా, సన్నబియ్యానికి బోనస్, మహిళా సంఘాలకు రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే వంటగ్యాస్, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో పాటు రాగిజావ, గుడ్డు, పాలు అందిస్తున్నట్లు తెలిపారు.వికారాబాద్ జిల్లాలో కోట్‌పల్లి మండలం బార్వాద్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 10 ఎకరాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో 1,06,272 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు అందుతున్నాయని, అర్హత కలిగిన కొత్త దరఖాస్తుదారులకు కూడా త్వరలో పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇప్పటివరకు 2,488 ఇళ్లు పూర్తయ్యాయని, వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు రూ.221 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ పనులు పూర్తి చేసి మిగిలిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. సామాజిక న్యాయానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు మూడు ఆర్థిక మండలాలుగా విభజించి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.తెలంగాణను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంతో పాటు దేశ అభివృద్ధిలో కీలక రాష్ట్రంగా నిలపాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్–2047 కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రసాద్ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, ఆర్డీవోలు వాసుచంద్ర, అనిత, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాత ప్రధాని నరేంద్ర మోదీ





**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** నవభారత నిర్మాత,దేశ ప్రగతి దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని గంగస్థాన్ లో గల స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....13 సంవత్సరాలు సీఎంగా,12 ఏళ్లు ప్రధానిగా సేవలందిస్తూ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నార న్నారు. ప్రప ంచ ంలోనే దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నారని కొనియాడారు.అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ "ఆశీర్వాద దీపం" కూడా వెలిగించారన్నారు.ప్రజాసేవ కోసం ఆయన జీవితం అంకితం చేశారని తెలిపారు.సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని,ప్రధాని మోడీ పుట్టిన రోజుతో పాటు తెలంగాణ విమోచన దినం,విశ్వ కర్మ జయంతి కూడా ఉందని గుర్తు చేశారు.నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొందిన రోజన్నారు.ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకొని స్నేహ సొసైటీ లోని విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు.అంతకుముందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో స్నేహ సొసైటీ సిద్దయ్య,జ్యోతి,సొసైటీ సిబ్బంది,19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ,నాయకులు మారావార్ కృష్ణ,బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణతో మంథనికి కొత్త రూపు



**మంథని, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** మంథని పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ మనోహర్‌తో కలిసి వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారితో సంప్రదింపులు జరిపి పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో పక్షపాతానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారని పేర్కొన్నారు. మూల మలుపులు, నాలుగు రోడ్లు కలిసే ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా విస్తృతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.గతంలో రోడ్లు ఇరుకుగా ఉండటంతో రహదారుల పక్కనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సి వచ్చేదని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ పనుల్లో అవసరమైన చోట్ల నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ పెంటరి రాజుతో పాటు మహావాది విజయ్‌కుమార్, రంగి అమర్నాథ్, జక్కం రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ పాఠశాలలో ఘనంగా వినాయక నిమజ్జనం

### : ఉట్లు కొట్టిన యువనేత వానరాసి వెంకటేష్





**తలకొండపల్లి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగింపు వేడుకలు వైభవంగా జరిగాయి.గ్రామంలోని పి ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న లంబోదరుడికి గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ నిమజ్జన మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని యువ నాయకుడు వానరాసి వెంకటేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే పిల్లల్లో దైవచింతన, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెరగడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో ఐక్యమత్యం పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా ఉట్లు కొడుతూ నిమజ్జన వేడుకల్లో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శేఖర్ యాదవ్, శ్రీరామ్ యాదవ్, ఎండీ సుభాన్, దూల్ల శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి వాజీద్, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మురుగు కాలువలోకి ల్యాట్రిన్ నీరు.. కాలనీవాసుల తీవ్ర ఇబ్బందులు



**తలకొండపల్లి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం మాదయిపల్లి గ్రామ ఆరో వార్డులో డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది.వార్డులోని ఓపెన్ మురుగునీటి కాలువలోకి ఎవరో తమ ఇంటికి సంబంధించిన ల్యాట్రిన్ (కలుషిత) నీటిని నేరుగా వదిలిపెడుతుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి శీలం శ్రీనయ్య ఇండ్ల వరకు మురుగునీరు నిలిచిపోయి, తీవ్రమైన దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయి స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు.ఈ విషయమై స్థానిక యువకుడు మదిగట్ల శ్రీకాంత్ స్పందిస్తూ.. సమస్య తీవ్రతపై గ్రామ పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే సర్పంచ్ స్పందించి ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, నిబంధనలు ఉల్లంఘించి కాలువలోకి ల్యాట్రిన్ నీటిని వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.త్వరలోనే శాశ్వత పరిష్కారం: సర్పంచ్ఈ సమస్యపై నేటి శుభోదయ ప్రతినిధి మాదయిపల్లి సర్పంచ్ సుధాకర్‌ను వివరణ కోరగా.. ఆరో వార్డులోని ఓపెన్ డ్రైనేజీని గ్రామ పంచాయతీ సిబ్బందితో ప్రతి నెల క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎదురవుతున్న సమస్య తన దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అతి త్వరలోనే సమస్యకు పూర్తిస్థాయిలో శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ....భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత హైదరాబాద్ నిజాం పాలనలో బందీగా ఉన్నప్పుడు ఎన్నో పోరాటాల తర్వాత సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విముక్తి లభించి దేశంలో విలీనం చేయడం జరిగిందని అన్నారు.సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపరిపాలన దినోత్సవంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఎంతో మంది త్యాగాల వల్ల తెలంగాణకు విముక్తి లభించింది అని,వారి త్యాగాలను ఎప్పటికీ మార్చుపోలేమని తెలిపారు.అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిని ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రతి సంవత్సరాం విలీన దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,డిసిసి ఉపాధ్యక్షులు రత్నాకర్ గౌడ్,తర చాంద్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,డిసిసి ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్,రవి,సీనియర్ నాయకులు మీసాల సుధాకర్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,కౌడపు రఘు,ముస్తఫా,కోనేరు సాయికుమార్,మూల్గురి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి శంభాజీ యూత్ సభ్యుల ప్రత్యేక పూజలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేట్ గ్రామంలో శంబాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి గురువారం యూత్ సభ్యులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఏటా వినాయక చవితి వేడుకలు జరుపుకుంటామని యూత్ సభ్యులు తెలిపారు.భక్తిశ్రద్ధలతో పాటలు భజన కార్యక్రమాలు కోలాటాల కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి యూత్, సభ్యులు కే మహేందర్, శ్రీకర్ సతీష్ ,ఈ మహేందర్ శివ శంకర్,నగేష్ ,సాయి, ఆంజనేయులు,ఈ శ్రీనివాస్ బన్నీ, కుమార్,ఏ మహేందర్, సిహెచ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామానికి చెందిన పేరుమాల్ల లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల రమేష్ వెంటనే పోమాలపల్లి గ్రామానికి చేరుకుని లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, లింగమ్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగమ్మ కుటుంబానికి అంత్యక్రియలు, ఇతర అవసరాల నిమిత్తం మొత్తం రూ.13 వేల ఆర్థిక సహాయం అందించారు. ఇందులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల రమేష్ రూ.5 వేలు, కేశంపేట మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి రూ.5 వేలు, రవికుమార్ శర్మ రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. లింగమ్మ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తమ వంతు సహాయం అందించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు అవసరమైన సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు నాయకుల సహాయాన్ని అభినందించారు. మృతురాలి కుటుంబానికి ఈ ఆర్థిక సాయం కొంత మేరకు ఊరట కలిగిస్తుందని నాయకులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించి సేవలు పెంచండి



**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు గురువారం ట్రైనీ కలెక్టర్ సురేష్ వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించి నాణ్యమైన సేవలు అందించాలని,విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ,జవాబు దారి తనం కలిగి ఉండాలని,నాణ్యమైన సమాచారము,రిపోర్టులను,రికార్డులను కలిగి ఉండాలని అన్నారు.మన పరిధిలో కాపాడగలిగే ప్రతి ప్రాణాన్ని,మాతా శిశు మరణాలను కాపాడాలని అన్నారు.జిల్లా ఉప వైద్యాధికారులు,వైద్యాధికారులు,సూపర్వైజర్ అధికారులు,క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలను రాండంగా పర్యవేక్షణ చేయాలన్నారు.ఏఎన్ఎంలు,ఆశాలు ప్రతిరోజు గృహ సందర్శన చేయాలని తెలియజేశారు.ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని విడివిడిగా ప్రత్యేక ఏజెండాతో సమీక్ష నిర్వహించాలన్నారు.పీహెచ్సీ స్థాయిలో అందించే అన్ని ఆరోగ్య సేవల రికార్డులను అప్డేట్ చేయాలని,రోగ నిర్ధారణ శిబిరాలను తరచుగా నిర్వహించాలని అన్నారు.విధుల్లో ఉన్న వైద్యాధికారులపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తించరాదని అట్లా ఎక్కడైనా సంభవిస్తే డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.బయో మెడికల్ జీవ వ్యర్థాలను నియమ నిబంధనల కనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏజెన్సీ వాహనాలలో మాత్రమే తరలించాలని ఎక్కడపడితే అక్కడ మునిసిపల్ చెత్త చెదారంలో వేయరాదన్నారు.ప్రతి ఆశ తన యొక్క విధుల గురించి తెలుసుకోవాలని,పీహెచ్సీల వారీగా సోషల్ మీడియా అకౌంట్లో నిర్వహించిన కార్యక్రమాలను పోస్ట్ చేయాలన్నారు.ఏఎన్ఎం,అంగన్వాడి కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుతూ శ్యామ్ మామ్ చిన్నారులను గుర్తించి,జిజి హెచ్ లోని ఎన్ఆర్సికి రిఫర్ చేసి చికిత్స అందించడమే కాకుండా వారిని ఫాలో అప్ చేయాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ..ట్రైనీ కలెక్టర్ సూచించిన ప్రతి అంశాన్ని పరిశీలించి ప్రతి పీహెచ్సీ పరిధిలో అమలుపరుస్తామని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సూపరింటెంట్ (డిసిహెచ్ఎస్) డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్,జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విద్య డాక్టర్ రవీందర్ డాక్టర్ సికందర్ వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రోగ్రాం అధికారులు,వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు పాల్గొన్నారు..

# దేవరయాంజాల్‌లో ఘనంగా వినాయక పూజ



**శామీర్ పేట, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దేవరయాంజాల్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లో ఫార్మాట్స్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.భీమిడి రాజిరెడ్డి కుటుంబ సభ్యులు, ఆయన కుమారులు భీమిడి మహిపాల్‌రెడ్డి, మేడ్చల్–మల్కాజగిరి జిల్లా ఆర్టీవో మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉదండపురం సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క సందీప్‌గౌడ్, కీసర సర్కిల్ ఏఎంసీ మధుసూదన్‌రెడ్డి, పేట్‌బషీరాబాద్ ఎస్ఐ సురేందర్‌రెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, భక్తులు, ఫార్మాట్స్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని లో ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం వేడుకలు

## - మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



**మంథని, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజల భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, రాబోయే ఒక సంవత్సరంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, మంథని పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని చైర్మన్ తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, పెంటరి రాజు, వేముల లక్ష్మి , ఎల్లెంకి వంశీధర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# PM కిసాన్ యోజన పేరుతో మోసం..



**హన్మకొండ సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ);** PM కిసాన్ యోజనలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.లక్ష తీసు కుని మోసం చేసిన ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన మాచర్ల ఆనంద్ సాగర్‌ను పర్వతగిరి పోలీ సులు అరెస్ట్ చేశారు. పర్వ తగిరి మండలం మొండ్రా యి గ్రామానికి చెందిన కన్నె బోయిన రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి న పోలీసులు, విజయవాడ లో నిందితుడు పనిచేస్తున్న కార్యాలయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సంతోష్ తెలిపారు.

## భారతీయ వరి పరిశోధన సంస్థలో నాలుగో రోజు వినాయక పూజలు ఘనంగా



**నేటి శుభోదయ, రాజేంద్రనగర్:** భారతీయ వరి పరిశోధన సంస్థలో ఈ రోజు నాలుగో రోజు పూజ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూనె గింజల పరిశోధన సంస్థ సంచాలకులు ఆర్ కె మాతూర్ వచ్చారు. అనంతరం ఐఐఆర్ ఆర్ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తో కలిసి వినాయకునికి ఘనంగా పూజ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ బాపి, డాక్టర్ లాహ, డాక్టర్ పద్మావతి, సాంకేతిక అధికారి దేవదాస్ పాల్గొన్నారు. తరువాత లడ్డూ వేలం పాట వేయగా 12 వేల 851 రూపాయలకు ప్రశాంత్ రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం జాతర హోంగులతో వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి క్షేత్ర బాధ్యులు దేవదాస్ నాయకత్వం వహించారు.

## విశ్వకర్మ జయంతి, మోడీ జన్మదిన వేడుకలు

### - జాతీయ జెండా ఎగరవేసి ప్రత్యేక పూజలు



**నేటి శుభోదయ, డిండి (గుండ్లపల్లి) :** విశ్వకర్మ జయంతి, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ – శ్రీశైలం హైవే డిండి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు సింకారు సైదాజీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టి. కృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పేదలు, రైతుల అభ్యున్నతికి కేంద్ర పథకాలు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాధవరం నరసింహారావు, ఎలకుర్తి జైపాల్, ఎలకుర్తి రమేష్, కందుకూరు సర్పంచ్ బరపటి కొండల్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నల్లగంతుల వెంకటయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్, పున్న దినేష్, అమృత్, బాధమోని సాయి గౌడ్, గాయాల రాఘవేంద్ర, వావిళ్ల రేణయ్య, దండేద్కర్ శీను, పులిజాల రమేష్, అజ్జు, కటికల సురేష్, అంజి, సాయి, భాస్కర్, చిరంజీవి, వెంకటయ్య, ప్రసాద్, వినోద్, సందీప్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుని కుమార్తెకు MBBS సీటు...

### -తెల్లబల్లి గ్రామంలో తొలి వైద్య విద్యార్థినిగా నెమ్మాది సహస్ర...

**నడిగూడెం, సెప్టెంబర్ 17 ( నేటి శుభోదయ ) :**
సూర్యాపేట జిల్లా/ నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు నెమ్మాది రామారావు కుమార్తె నెమ్మాది సహస్ర ప్రతిష్టాత్మకమైన MBBS సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. తెల్లబల్లి గ్రామం నుంచి MBBSలో సీటు సాధించిన తొలి విద్యార్థినిగా సహస్ర గుర్తింపు పొందింది.

దేశవ్యాప్తంగా నిర్వహించిన NEET (National Eligibility cum Entrance Test) ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి, తెలంగాణ ప్రభుత్వ వైద్య కళాశాలలో MBBS సీటు పొందింది. చిన్ననాటి నుంచి చదువుపై ఆసక్తి పెంచుకుని, కష్టపడి చదివి, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించిన సహస్రను కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

సహస్ర భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి సేవ చేయాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. మాజీ సైనికుడు నెమ్మాది రామారావు కుటుంబానికి కుమార్తె సాధించిన విజయం



ఎంతో గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

"కష్టపడి చదివితే కలలు సాకారం చేసుకోవచ్చు" అనే సందేశానికి సహస్ర విజయం ఒక మంచి ఉదాహరణ అని తెల్లబల్లి గ్రామానికి చెందిన మహిళలు, యువతీ యువకులు అన్నారు. గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన సహస్రను అభినందిస్తూ, ఆమె విజయం తమ గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

## జపాన్ విజిట్ పూర్తి చేసుకున్న టీచర్ రాజశేఖర్‌కు ప్రశంసలు...





**సూర్యపేట జిల్లా / కోదాడ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**
ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్‌కు డీఈఓ ప్రశంసలు.తెలంగాణ ప్రభుత్వం తరఫున జపాన్ ఎక్స్‌పోజర్ విజిట్ కి వెళ్ళి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సూర్యాపేట జిల్లా ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్‌ను గురువారం జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ వారి కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.సెప్టెంబర్ 5 నుండి 12 వరకు జరిగిన ఈ అధ్యయన పర్యటనలో జపాన్‌లోని విద్యావిధానం, పాఠశాలల్లో ఐసీటీ వినియోగం, విద్యార్థుల్లో స్వీయ శుభ్రత పాటించే పద్ధతులు మరియు నూతన విద్యా దృక్పథాలను రాజశేఖర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటన వివరాలను డీఈఓకు వివరించగా, ఆయన రాజశేఖర్ సాధించిన గుర్తింపును ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మారం పవిత్ర, తాళ్లూరి సాయి ఈశ్వరి, చారుగుండ్ల రాజశేఖర్‌లు కలిసి డీఈఓ అశోక్‌ను ఘనంగా సత్కరించారు.

## మియాపూర్ లో మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం..





**మియాపూర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** మహిళలను ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మియాపూర్ 108 డివిజన్ పరిధిలో నడిగడ్డ తండా లో నూతన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ శిక్షణ కేంద్రాన్ని మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తన ఆధ్వర్యంలో ప్రారంభించి, శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదర్నగర్ తాజా మాజి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ ముదిరాజ్ , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ పాల్గొనిన అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు... మహిళలను ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మియాపూర్ 108 డివిజన్ పరిధిలో నడిగడ్డ తండా లో నూతన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ శిక్షణ కేంద్రాన్ని మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ తన ఆధ్వర్యంలో ప్రారంభించి, శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదర్నగర్ తాజా మాజి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ ముదిరాజ్ , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ పాల్గొనిన అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మియాపూర్ చతుర్భుజ యూత్ అద్వర్యంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి ఆహ్వానం..

**మియాపూర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**
మియాపూర్ లక్ష్మి నగర్ చతుర్భుజ యూత్ కమిటీ సభ్యులు అంజి, కేశవ, అరుణ్, వెంకట్, జాన్సన్, సాయి మర్యాదపూర్వకంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్, దోప్పలపూడి వినోద్ చౌదరిల ని కలిసి శ్రీ వినాయక చతుర్థి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మి నగర్‌లో నిర్వహించనున్న శ్రీ వినాయక చతుర్థి మహోత్సవాలు మరియు అన్నదాన కార్యక్రమానికి హాజరై, కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా యూత్ అసోసియేషన్ సభ్యులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్



మరియు దోప్పలపూడి వినోద్ చౌదరి లని సాదరంగా ఆహ్వానించారు.

## "కష్టాల్లోనూ భరోసా—స్మార్ట్ రేషన్ కార్డులతో చిరునవ్వులు"

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**
సెప్టెంబర్ 17న బాలనగర్ డివిజన్‌లో జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో వేలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు



ఆశ కలిగించే కార్యక్రమం జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయడంతో కుటుంబాలకు నమ్మకం పెరిగింది. రేషన్ సౌకర్యం ఒక పథకం మాత్రమే కాకుండా, ఆందోళన నుంచి భరోసాకు, అనిశ్చితి నుంచి రోజువారీ స్థిరత్వానికి దారి తీస్తుందని పలువురు పేర్కొన్నారు.టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కుకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ బాలనగర్ మెయిన్ రోడ్డులో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఏఎస్ఓ కల్యాణ్‌తో కలిసి వినాయకనగర్ రేషన్ షాప్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. చాలా కాలంగా నమ్మకమైన ఆహార భద్రత కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల ముఖాల్లో ఆనందం కనిపించింది.సమావేశాన్ని ఉద్దేశించి బండి రమేష్ మాట్లాడుతూ, "సమయానికి రేషన్ అందితే కుటుంబ గౌరవం మరింత బలపడుతుంది. ఈ రోజు కార్డుల పంపిణీ మాత్రమే కాదు—అర్హులైన ప్రతిఒక్కరికీ 'రోటీ, కపాడా ఔర్ మాకాన్' అందించే బాధ్యతను నెరవేర్చడం. ఇది కాంగ్రెస్ పార్టీకి చెందిన చారిత్రక నినాదం. పేద కుటుంబానికి ఆహారం, దుస్తులు, నివాసం విలాసాలు కాదు—అవి హక్కులు" అని అన్నారు.పేదరికాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ 'గరీబి హటావో' నినాదం ద్వారా సామాన్యుడి కలలకు బలమైన గళాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు. పేదరికం తగ్గితే కుటుంబాలు భవిష్యత్తు ప్రణాళిక వేసుకోగలుగుతాయని, పిల్లల చదువు, మెరుగైన ఆరోగ్యం, స్థిరమైన జీవితం సాధ్యమవుతుందని వివరించారు."అందుకే దేశవ్యాప్తంగా ప్రజలు 'ఇందిరమ్మ రాజ్యం' కోరుకుంటారు. ఇందిరమ్మ రాజ్యంలో సహాయం గౌరవంతో, పారదర్శకతతో, నమ్మకంతో అర్హులకే చేరుతుంది. టాంపర్‌ప్రూఫ్ స్మార్ట్ కార్డుల వల్ల లబ్ధి ఆలస్యం లేకుండా, అవకతవకలు లేకుండా నిజమైన లబ్ధిదారులకే అందేలా చూస్తాం" అని బండి రమేష్ భావోద్వేగంగా పేర్కొన్నారు.ఏఎస్ఓ కల్యాణ్ మాట్లాడుతూ, తెలంగాణలో 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని, దీంతో అదనంగా 61.09 లక్షల మందికి ఆహార భద్రత అందుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లు దాటడంతో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా 3.42 కోట్ల మందికి లబ్ధి జరుగుతోందని చెప్పారు.అధికారులు కార్డులు అందజేసిన వెంటనే బాలనగర్ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుకట్‌పల్లి ఎ-బ్లాక్ అధ్యక్షుడు నాగి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పా రెడ్డి, బాలనగర్ డివిజన్ అధ్యక్షుడు పులి సివాకుమార్, మెద్చల్ జిల్లా వైస్-ప్రెసిడెంట్ పులి శ్రీకాంత్ పటేల్, అధికారిక ప్రతినిధి మధు మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బెంగళూరు అయ్యంగార్ బేకరి ప్రారంభం.



**ఏన్కూర్ , సెప్టెంబర్ 17, నేటి శుభోదయ:**
మండల కేంద్రంలోని ఏన్కూర్,కొత్తగూడెం రోడ్డులో కంభంపాటి శ్రీనివాసరావు కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎల్వీ బెంగళూరు అయ్యంగార్ బేకరి ప్రారంభోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, స్థానిక ఎస్సై సంధ్య ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి బేకరిని ప్రారంభించారు.ఈ సందర్భంగా బేకరి నిర్వాహకులకు ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. ఏన్కూర్ మండల కేంద్రంలో నూతనంగా బేకరి అందుబాటులోకి రావడం ద్వారా స్థానిక ప్రజలకు వివిధ రకాల బేకరీ ఉత్పత్తులు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు. నాణ్యత, రుచి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.ప్రారంభోత్సవం సందర్భంగా బేకరిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అతిథులు బేకరిలోని ఉత్పత్తులను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. స్థానికంగా వ్యాపార రంగం అభివృద్ధి చెందడం మండల ప్రజలకు ఉపాధి, సేవల పరంగా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లచ్చిరాం నాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ లాలూ నాయక్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, బేకరి నిర్వాహకులు, స్థానిక వ్యాపారులు, ప్రజలు తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆశీర్వాద దీపాల వెలుగులు.



**ఏన్కూర్, నేటి శుభోదయ::**ఏన్కూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆశీర్వాద దీపాలను వెలిగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో ఆశీర్వాద దీపం వెలిగించి ప్రధానమంత్రి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థించాలని నాయకులు కోరారు. సేవా సంకల్పంలో భాగంగా నిర్వహించిన దీపాల కార్యక్రమం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, మండల ఉపాధ్యక్షుడు మోరబోయిన కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ వజెనేపల్లి దర్గయ్య, దేవిశెట్టి వెంకట కృష్ణారావు, గుగులోత్ రాములు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి పరిధిలో విషాదం - లారీ ఢీకొని తండ్రి కూతురు మృతి



**నేటి శుభోదయ, రాజేంద్రనగర్:** రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దుర్గానగర్ నుంచి హసన్ నగర్ వైపు వెళ్లే మార్గంలో దుర్గానగర్ చౌరస్తా వద్ద అర్ధరాత్రి సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన భారీ లారీ వెనకాల నుంచి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో తండ్రి కూతుళ్లు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను ఇస్మాయిల్ ఖాన్ (44), ఆయన కూతురు షఫీరా వేగం (24)గా పోలీసులు గుర్తించారు. అర్ధరాత్రి సమయంలో బాధితులు ఇద్దరు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, వెనక నుంచి అతివేగంగా వచ్చిన లారీ వారి వాహనాన్ని ఢీకొట్టింది. తీవ్ర గాయాల పాలైన తండ్రి కూతుర్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకున్న పోలీసులు, డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు.

## ఉప్పర్ పల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు






**నేటి శుభోదయ, రాజేంద్రనగర్:** ఉప్పర్ పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయం, ఉప్పర్ పల్లి బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు బొక్క బాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగించేందుకు పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల సేవలను స్మరించుకుంటూ, నాటి పోరాట యోధుల చారిత్రక త్యాగాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సులిగే విఠల్, గోనే శ్రీకాంత్ రెడ్డి, ఉప్పిలితి పవన్, పలుగుచెరువు నరేందర్, వనపర్తి భూపాల్, నర్సింగ్ రావు, రమేష్, మహేష్, ప్రవీణ్, బాలసాయి, మద్యపాగ తరుణ్, సద్దుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి విభాగంలో నూతన సిమెంటు రోడ్లను పరిశీలించిన ప్రేమ్ గౌడ్



**నేటి శుభోదయ, రాజేంద్రనగర్ :** మైలార్ దేవ్ పల్లి విభాగంలో జరుగుతున్న నూతన సిమెంటు రోడ్డు పనులను ప్రేమ్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టమైసమ్మ సమీపంలోని పల్లెచెరువు వద్ద జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యక్షుడు ధనుంజయ, లక్ష్మా రెడ్డి, బాస శ్రీను, అనిల్, ఆంజనేయులు, శేఖర్ తదితరులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ విభాగం హైదర్ గూడా చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**నేటి శుభోదయ, రాజేంద్రనగర్ :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ విభాగం హైదర్ గూడా చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ, వందేమాతరం అంటూ నినదించిన గొంతులను నులుమేసిన రజాకార్లను పీచమణిచిన రోజు, నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలపై ఎదిరించి పోరాడి నేలకొరిగిన అమరుల త్యాగాలను స్మరిస్తూ, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన ఆపరేషన్ పోలో సైనిక చర్య విజయవంతమై, నిజాం కోటలు కూలిపోయి తెలంగాణ గడ్డకు విముక్తి లభించిన రోజు, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, విభాగ అధ్యక్షులు సులిగే వెంకటేష్, జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, కాకులారం కృష్ణ, కిరణ్ చారి, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, రాష్ట్ర కార్యదర్శి స్వర్ణలత రెడ్డి, అందే బాబయ్య, వెంకటరమణ, సత్యనారాయణ, గోరిగి రాజు, విజయరావత్, జితేందర్ సింగ్, అనురాధ, బిట్కూరి సతీష్, శ్రీనివాస్, బతుకు శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

### - చేతి వృత్తులకు గౌరవం కల్పించాలి



**నేటి శుభోదయ, రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ విభాగం పరిధిలోని బుద్వేల్ గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రహ్మాండ సృష్టికర్త, సకల వృత్తులకు ఆదిగురువు అయిన విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల కార్యవర్గ సభ్యులు రాఘవేందర్ చారి మాట్లాడుతూ, విశ్వకర్మ చూపిన సృజనాత్మక మార్గం నేటి యువతకు ఎంతో ఆదర్శమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని, చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విశ్వకర్మ వారసులు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ విభాగ అధ్యక్షులు సందీప్, భారతీయ జనతా పార్టీ మండలి సభ్యులు బండారి బాలకృష్ణ, సాయికుమార్, మల్లేష్ చారి, శ్రీనివాస్, సుధాకర్, స్థానిక యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి రాఘవేందర్ చారి ఆధ్వర్యం వహించారు.

## జన్నారం క్రాస్‌రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం

### - అశోక్ లేలాండ్ వాహనం–బైక్ ఢీ.





**ఏన్కూర్, నేటి శుభోదయ:: :**
జన్నారం క్రాస్‌రోడ్ వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కేంద్రం వైపు నుంచి వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం, తల్లాడ వైపు నుంచి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఏన్కూర్ ఎస్సై సంధ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.గాయపడిన ఇద్దరినీ అంబులెన్స్‌లో ఖమ్మం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## అమ్మవారి ఆలయ నిర్మాణానికి దాతలు ఆర్థిక సాయం అందించాలి



**వికారాబాద్, సెప్టెంబర్ 17 ( నేటి శుభోదయ ) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మహేశ్వరం రాములుగౌడ్ ఆలయ నిర్మాణం కోసం రూ.1 లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాములుగౌడ్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ నిర్మాణ పనులు సజావుగా కొనసాగేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు తమవంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్



**మంథని, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** మంథని పట్టణంలోని ప్రభుత్వ సామజిక వైద్యశాలను మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రధానంగా పేద,మధ్యతరగతి, సామాన్య ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు పెంటరి రాజు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంతో విద్యార్థులకు మేధో వికాసం,సమగ్రాభివృద్ధి



**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (NSS) యూనిట్–I ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 17న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ చెస్ పోటీలను నిర్వహించామని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. యువత సమగ్ర అభివృద్ధిలో క్రీడలు,ఆటల పాత్ర ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి మాట్లాడుతూ....విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా చదరంగం ఏకాగ్రత,వ్యూహాత్మక ఆలోచన,సమస్య పరిష్కార నైపుణ్యం,నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని ఆయన తెలిపారు.ప్రత్యేక అతిథిగా హాజరైన తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.పున్నయ్య మాట్లాడుతూ....విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ,ఆత్మ విశ్వాసం,పోటీతత్వంతో పాటు క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని అన్నారు.విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.తెలంగాణ విశ్వవిద్యాలయం పబ్లిక్ రిలేషన్స్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ..ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సేవాభావంతో పాటు నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల మానసిక,శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని,యువతలో ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడంలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.ఈ రోజు జరిగిన చెస్ పోటీల్లో 42 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీల నిర్వహణ యూనివర్సిటీ కళాశాల ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ బీ ఆర్ నేత పర్యవేక్షణలో జరిగాయి.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నర్సయ్య డాక్టర్ స్వామి విద్యార్థులు మనోహర్, రోహన్, చందు, పృథ్వి,మణికంఠ,శ్రావణి, వర్షిణి,త్రిష,సిద్ధార్థ,శశిక,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సిఎస్సి, కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం

- వనపర్తి జిల్లా డి సి ఓ రఘునందన్ రావు
- సొసైటీ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి









**వనపర్తి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు సహకార సంఘం ఆధ్వర్యంలో సిఎస్సి కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ నూతన కార్యాలయాన్ని సీఈవో నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా సహకార సంఘం అధికారి రఘునందన్ రావు, కొప్పునూరు సొసైటీ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బగ్గారి నరసింహారెడ్డి మాట్లాడుతూ చిన్నంబావి మండల కేంద్రంలో ఈ సిఎస్సి సెంటర్ ప్రారంభించడం ప్రజలకు ఎంతో సౌలభ్యకరంగా, ఉంటుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో సులువైన మార్గమని ఈ సందర్భంగా అన్నారు. చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు మరియు ప్రజలు సిఎస్సి సెంటర్ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సర్వీస్ సెంటర్లో రైతులకు మరియు ప్రజలకు ఉపయోగపడే సేవలు రైతు సేవలు, ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ ఆన్లైన్ సేవలు, భూమి మరియు రెవెన్యూ సేవలు, పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్, పంటల భీమా, భూ సార పరీక్ష సేవలు, కిసాన్ క్రెడిట్ కార్డు సేవలు, వ్యవసాయానికి సంబంధించిన ఆన్లైన్ సేవలు, పాన్ కార్డు, పాస్ పోర్ట్, సిబిల్ రిపోర్టు, ఈ శ్రమ్ కార్డులు, పి.వి.సి.కార్డు సేవలు, డిజిటల్ పేమెంట్స్ / ఆన్లైన్ అప్లికేషన్స్, నగదు ఉపసంహరణ / నగదు బదిలీ సేవలు, విద్యుత్ బిల్లు చెల్లింపు సేవలు, మొబైల్/ డి.టి.హెచ్ రీచార్జ్, రైలు, బస్సు విమాన టిక్కెట్లు, ప్రింటింగ్, స్కానింగ్ మరియు ఇతర ఆన్ లైన్ సేవలు, ఆర్.ఓ.ఆర్ మరియు ఆన్లైన్ సేవలు, పహని, మ్యూటేషన్, భూమి కి సంబందించిన, ఇతర ఆన్లైన్ సేవలు మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సహకార సంఘ అధికారి రఘు నందన్ రావు, సూపర్ డేన్స్ రమేష్ బాబు, శ్రీనివాసులు, విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ మహబూబ్ అలీ, సీఈవో నాగరాజు, సొసైటీ డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్, గుంటి వెంకట స్వామి, తిప్పల మద్దిలేటి, సొసైటీ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల పాలన, ఆర్థిక బలోపేతంపై జాతీయ సదస్సు



**వికారాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** స్థానిక సంస్థల పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు వాటి ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడంపై తమిళనాడు రాజధాని చెన్నైలో జాతీయ సదస్సు నిర్వహించారు. తమిళనాడు ఆర్థిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక సంఘాల అధ్యక్షులు, సభ్యులు హాజరయ్యారు.స్థానిక సంస్థలకు ఆర్థిక వనరుల సమీకరణ, నిధుల వినియోగం, పరిపాలనా సామర్థ్యం పెంపు, రాష్ట్రాలు–స్థానిక సంస్థల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత పటిష్టం చేయడం వంటి అంశాలపై సదస్సులో చర్చించారు. స్థానిక సంస్థలు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ఆర్థిక ప్రణాళికలు, వనరుల సమర్థ వినియోగంపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.సదస్సుకు పద్నాలుగో ఆర్థిక సంఘం సభ్యుడు డాక్టర్ ఎం. గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐఏఎస్ అధికారులు గగన్‌దీప్ సింగ్, ఎం.ఎ. సిద్ధిఖీ, ధర్మేంద్ర ప్రతాప్ యాదవ్, కె. అల్లావుద్దీన్ తదితరులు పాల్గొని స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతానికి సంబంధించిన అంశాలపై ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రం తరపున ఆర్థిక సంఘం సభ్యులు కాకి రంగరాజ్, హసీఫ్ అలీ సదస్సులో పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ఆర్థిక సంఘాల ప్రతినిధులతో స్థానిక సంస్థల అభివృద్ధి, ఆర్థిక వనరుల పెంపు, ప్రజలకు మెరుగైన పాలన అందించే విధానాలపై వారు చర్చించారు.

## గోతుల మయంగా ‘దుప్పితోగు’ బ్రిడ్జి

### – ప్రమాదాలకు నిలయంగా మారిన వంతెన



**పినపాక, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని తోగూడెం, కలవాల నాగారం పంచాయతీల సరిహద్దులో గల గోవిందపురం – బంగారుగూడెం గ్రామాల మధ్య ఉన్న దుప్పితోగు బ్రిడ్జి అధ్వానంగా తయారైంది. అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా ఈ బ్రిడ్జిపై ప్రస్తుతం మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడి, తీవ్ర ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.గతంలో కూడా ఈ బ్రిడ్జిపై అనేక ప్రమాదాలు జరిగి ఒక ఆటో డ్రైవర్ మృతి చెందడం జరిగింది. పలువురు తీవ్రంగా గాయపడిన ఘటనలు ఉన్నప్పటికీ, సంబంధిత రోడ్లు, భవనాల శాఖ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ గుంతలను చూసి చూడనట్లు వెళ్తున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడుతున్నారు.సర్పంచ్‌లు చొరవ చూపాలి: ఆర్ అండ్ బి అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టే వరకు వేచి చూడకుండా, కనీసం ప్రమాదాల నివారణకు తోగూడెం, కలవాలనాగారం పంచాయతీల సర్పంచ్‌లు చొరవ తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక సర్పంచ్‌లు తక్షణమే స్పందించి తాత్కాలికంగానైనా ఆ గుంతలను పూడ్చి, వాహనదారులు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.ఇకనైనా ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడి, తక్షణమే దుప్పితోగు బ్రిడ్జిపై ఉన్న గోతులను పూడ్చి, భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు

## గ్లామర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం

### - గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** గురువారం ఉదయం నిజామాబాద్ నగరంలోని గ్లామర్ హోటల్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రాథమిక సమాచారం ప్రకారం రోడ్డు దాటుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తి ని బస్సు నం.TG16 T 2435 ఢీకొట్టింది.దీంతో అతను రోడ్డుపై పడిపోగా,బస్సు ముందు టైరు అతని కాళ్లపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అధికంగా రక్తస్రావం జరిగింది.ఈ ఘటనపై 112కు సమాచారం అందడంతో BC Duty PC మణిదీప్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించారు.వైద్యులు పరీక్షించి ఆ వ్యక్తి అప్పటికే మృతి చెందినట్లు (Brought Dead) తెలిపారు.ప్రమాదానికి సంబంధించిన ఆర్టీసీ బస్సును గుర్తించారు.మృతుడి పూర్తి వివరాలు,పేరు,చిరునామా ప్రస్తుతం తెలియరాలేదు.మృతుడి గుర్తింపును నిర్ధారించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు.ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తూ,సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.దర్యాప్తు అనంతరం వాస్తవ పరిస్థితుల ఆధారంగా చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి అని ఒకటో టౌన్ ఎస్హెచ్ఓ తెలిపారు.ఇతన్ని ఎవరైనా గుర్తుపడితే PS 8712659714 కి తెలియజేయగలరు అని కోరారు.

## ప్రజా పాలన దినోత్సవం జడ్పీహెచ్ఎస్ పెద్దగోపతిలో



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మార్పు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటం నిజాం రాజుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎంతో మంది అసువులు బాసారని, ఎన్నో త్యాగాలు చేశారని, తమ ధన, మాన,ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ వారి ఆశయాలని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు షేక్ రంజాన్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఆనాడు పోరాటం చేశారని వారి స్ఫూర్తితో ముందుకు పోవాలని తెలియజేసినారు ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం విరోచితంగా జరిగిందని వారు త్యాగమే ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఎం నరసింహారావు, కె శ్రీనివాసరావు ఎన్ శ్రీనివాసరావు, కేవీఎల్ నరసింహారావు, జి వెంకటేశ్వర్లు, చింతల రాంబాబు, సిహెచ్ రాజేశ్వరి , బోజెడ్ల మాధవి,వనమా శైలజ, లక్కినేని శ్రీలత, లలిత, పుల్లారావు, కృష్ణ, శిరీష విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** ఖమ్మం నగరం బోనకల్ రోడ్డులో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాయంలో గురువారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆహ్వాన అర్చకులు, పీఠాధిపతి గుండోజు నాగార్జునాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు నర్సింగోజు సతీష్ ఆచార్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు విశ్వకర్మ భగవానునికి స్వయంగా అభిషేకాలు నిర్వహించి విశ్వకర్మ భగవానుడిని సృష్టికర్తగా, శిల్పకళకు ఆద్యుడిగా కొలుస్తూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ నేలకొండ వీరాచారి లలిత దంపతులు, వైస్ చైర్మన్ నంచర్ల జనార్ధనాచారి నాగలక్షి దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం విశ్వభగవానునికి ఎంతో ఇష్టమైన హోమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో సమాజంలో సుఖశాంతులు, సకల వృత్తుల్లో అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

## "యువ" ప్రధాన మంత్రి మెంటార్ షిప్ విద్యార్థికి ప్రశంసలు



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయిలో యువ రచయితల కోసం ప్రధాన మంత్రి మెంటార్ షిప్ పథకం 2.0 యువ వర్తమాన బహుముఖ ప్రజ్ఞా వంతులైన యువ విద్యార్థి రచయితలను ప్రోత్సహించే ప్రాజెక్టు కు ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ లో 2024 లో డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థి మాదాసు ఉదయ్ కిరణ్ ఎంపికై ప్రజా స్వామ్యం, దాని సంస్థలు అనే అంశంపై పరాశోధనాత్మక ధ్యయన నివేదికను సమర్పించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా గురువారం సన్మానించి అభినందన పూర్వక ప్రకటన తెలిపారు.ప్రతినెల యాభై వేల రూపాయలు చొప్పున ఆరునెలల కాలంలో విద్యార్థ మూడు లక్షల రూపాయల గౌరవ భృతిని అందుకున్నారని తెలిపారు.ఈపరిశోధన సారాంశాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ ప్రచురించినదని వెల్లడించారు .ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు విద్యార్థులు ఉదయ్ కిరణ్ ను స్ఫూర్తి గా ఇటువంటి జాతీయ స్థాయి పథకాలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా.సీతారాం ఉదయ్ ని ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందించారని కొనియాడారు.కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డా.రవివర్ధన్, ఎకనామిక్స్ విభాగాధిపతి డా.లక్ష్మణరావు, అధ్యాపకులు డా.ఎం.పిచ్చయ్య, డా.వేణుమాధవ్,డా.పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి

**ఖమ్మం, ముదిగొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :**
చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. ఖమ్మం జిల్లాలోని చిరుమర్రి చెరువును ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం వైఏటీ & సి శాఖ ద్వారా రూ. 2.90 కోట్ల పరిపాలనా అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్ణీత ఆరు నెలల గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక్కడ పర్యాటకుల సౌకర్యార్థం రెండు ఫుడ్ కియోస్కులు (ఆహార శాలలు), విశ్రాంతి కోసం సుందరమైన గెజిబోలు, ఆధునిక టాయిలెట్ బ్లాక్, మెరుగైన విద్యుద్దీకరణ, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేప్, హార్డ్‌స్కేప్ తోటలు, నడక దారులు మరియు విశాలమైన పార్కింగ్ వసతులను అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తి చేసి ఈ పర్యాటక కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు.



**– ముదిగొండలో రూ. 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ముదిగొండ మండల కేంద్రంలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ. 40 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన సమాచారాన్ని అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ గ్రంథాలయ భవన నిర్మాణం వేగవంతంగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఈ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**– గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన**

ముదిగొండ మండలంలోని వనంవారి కృష్ణపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని 37వ డివిజన్ కమాన్ బజార్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ బూత్ అధ్యక్షుడు పసుమర్తి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ విమోచన పోరాట చరిత్రను స్మరించుకున్నారు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థాన ప్రజలు నిజాం పాలనలోనే కొనసాగారని, రజాకారులు, దొరల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా బీజేపీ ధార్మిక సెల్ కన్వీనర్ మార్తి వీరభద్ర ప్రసాద్ హాజరయ్యారు. కో–కన్వీనర్లు పసుమర్తి సంతోష్ కుమార్, తిప్పల



శ్రీలక్ష్మి రెడ్డి, బండారు శ్రీనివాసరావు, గుర్రాల నాగేందర్, ఖమ్మం బీజేపీ మహిళా మోర్చా కోశాధికారి మార్తి విశాలి పాల్గొన్నారు. అలాగే వార్డు ప్రముఖులు మిట్టపల్లి మల్లికార్జునరావు, పుండరీ, కోడుమూరు సురేష్, వంగవీటి హరి, జగదీష్, మిట్టపల్లి వెంకటేశ్వర రావు, కుంకిమళ్ల సుబ్రహ్మణ్యం, కుదుమూరు వెంకట ముక్తేశ్వర రావు, కోడుమూరు గిరిజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు విమోచన కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యపడింది

### - మేకల మల్లిబాబు యాదవ్, ధనియా కుల హనుమంతరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఆనాడు నిజాం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17న, ఆంధ్ర పాలకుల నుండి 2014 జూన్ 2న తెలంగాణకు విముక్తి కలిగించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ఈ విషయం ఎవరూ కాదనలేని నగ్నసత్యమని, డిసిసిబి డైరెక్టర్, మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొండాయిగూడెం ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆవరణం లోతెలంగాణ విమోచన దినోత్సవం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15నే భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ నిజాం సంస్థానం మాత్రం నిరంకుశంతో భారత ప్రభుత్వంలో కలవకుండా, నిరంకుశత్వంతో తన రౌడీ మూక రజాకారులతో తెలంగాణ ప్రజలపై అనేక హింసలకు పాల్పడటం జరిగిందని, ఎదురు తిరిగినందుకు నిర్దాక్షిణ్యంగా బైరాన్ పల్లి లో 1000 మందిని ఒకేసారి ఉరి తీయడం జరిగిందని, మహిళలను నగ్నంగా గ్రామాల్లో పరిగెత్తించారని, చెట్లకు వేలాడదీసి కింద మంటలు పెట్టే వారిని, వెట్టి చాకిరి ద్వారా పన్నులు వసూలు చేసి నిజాం నవాబు భోగభాగ్యాలు అనుభవించే వారని, ఇలాంటి కృత్యాలను చూసి సాయుధ తెలంగాణ కమ్యూనిజం, ఆర్య సమాజ్ లాంటి సంస్థలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేయడం జరిగిందని, ఆ పోరాటంలో భాగంగా దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ, షేక్ బందగి, కవులు కళాకారులు ను కాల్చి వేయడం జరిగిందని తెలిపారు. ఇంతటి అకృత్యాలు చూసి నాటి నెహ్రూ ప్రభుత్వం లోని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి నిజాం కోరలను ఊడదీసి భారత ప్రభుత్వంలో తెలంగాణను విలీనం జరిగిందని, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థులు నేలకొరిగారని, కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రాలో రాజకీయమనుగడ ఉండదని తెలిసికూడా, తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత





సోనియాగాంధీ చేసిన త్యాగంతో, ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు లభించాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని, మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్లు, కొమ్మినేని శ్రీనివాసరావు, అయితనమైన విఠల్ రావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, శీలం పుల్లయ్య, అయితన బోయిన నాగేశ్వర రావు, అంబడిపూడి వెంకటయ్య, దండగల దేవేంద్ర, సిబ్బంది షేక్ సలీం, బోడ రమేష్, ధనియాకుల రామారావు, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

**ఖమ్మం, కూసుమంచి, సెప్టెంబర్ 17 ( నేటి శుభోదయ ) :** పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రణాళిక ప్రకారం మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డంపింగ్ యార్డ్, సీసీ రోడ్లు, స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి అర్హులైన నిరుపేదలకు ప్లాట్లు పంపిణీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జంక్షన్ల మధ్య ప్రధాన రోడ్ల విస్తరణ, జాతీయ రహదారి అనుసంధానంతో డబుల్ లైన్ రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించేందుకు అత్యాధునిక సమన్వయ కార్యాలయ పురోగతిపై,



నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ల పురోగతిపై చర్చించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మైక్రో ఆర్గానిజమ్స్ డే

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** స్థానిక ఎస్ ఆర్ బి జీఎన్ఆర్ కళాశాల మైక్రోబయాలజీ అండ్ హెల్త్ కేర్ విభాగం ఆధ్వర్యంలో గురువారం నాడు ఇంటర్నేషనల్ మైక్రోఆర్గానిజమ్స్ డే – 2026ను నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకిరుల్లా ప్రోత్సాహంతో మైక్రోబయాలజీ అండ్ హెల్త్ కేర్ విభాగాధిపతి జె. అనితా కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోఐక్యూ ఏసీ సమన్వయకర్త డా. ఎం. సునంద గారు జువాలజీ విభాగాధిపతి డా. చెంచు రత్నయ్య , ఇంద్రాణి, డా. బి. కవిత షహీన్ పాల్గొన్నారు. సూక్ష్మజీవుల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. మైక్రోబయాలజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో నేడు హైదరాబాదులో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, ముందు చూపుతో నేడు శుక్రవారం ఉదయం 9 గంటలకు హైదరాబాదులో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరగనున్నది. ట్రైడెంట్ హోటల్లో జరిగే ఈ కీలక సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు ఓ ఈ ఆర్ (ఆయిల్ ఎక్స్ట్రాక్ట్ రేట్) ధరల నిర్ణయం పై ఈ కీలక సమావేశంలో చర్చించనున్నారు. ఆయిల్ ఫామ్ సమస్యలతో పాటు దక్షిణాది రాష్ట్రాలు వ్యవసాయపరంగా ఎదుర్కొంటున్న కీలక అంశాలను కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. గత పది రోజుల క్రితం ఉమ్మడి ఖమ్మం, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కొరకై మంత్రి తుమ్మల ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా కలిసి వ్యవసాయ రంగ సమస్యలపై వినతి పత్రం అందజేసి 18వ తేదీన హైదరాబాదులో జరిగే దక్షిణాది వ్యవసాయ శాఖ మంత్రుల సదస్సు కు హాజరు కావలసింది గా ఆహ్వానించారు. దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం, మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో జరుగుతుండటంతో పలువురు ఈ



సమావేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జడ్ పిహెచ్ఎస్ పెదగోపతి విద్యార్థికి జిల్లాస్థాయిలో 2వ బహుమతి

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** పాఠశాల పదవ తరగతి విద్యార్థి జే గిరిచరణ్ నేషనల్ సైన్స్ సెమినార్ – 2026లో ఖమ్మం జిల్లాస్థాయి సెమినార్ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించాడు. విద్యార్థిని ఖమ్మం జిల్లా విద్యా శాఖ అధికారి సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె మార్క్ ,ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో బాగా కష్టపడి మరెన్నో విజయాలు సాధించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు షేక్ రంజాన్, ఏ భావ సాన్, ఎం నరసింహారావు, ఎన్ శ్రీనివాస రావు, కెవిఎల్ నరసింహారావు, సిహెచ్ రాజేశ్వరి , కటారి శ్రీనివాసరావు, శైలజ, మాధవి, శ్రీలత, చింతల రాంబాబు, లలిత, పుల్లారావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు క్యాన్సర్ చికిత్స విధానంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత 20 సంవత్సరాలగా చిన్న పిల్లలకు క్యాన్సర్ చికిత్స అందించడంలో అనుభవం కలిగిన యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ డాక్టర్ పరిణిత రెడ్డి గుత్తా ( పీడియాట్రిక్ ఆంకాలజీ అండ్ హెమటాలజీ , క్లినికల్ డైరెక్టర్ అండ్ హెచ్ ఓ డి )మాట్లాడుతూ పిల్లలకు వచ్చే క్యాన్సర్, క్యాన్సర్ చికిత్స పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు . చిన్నపిల్లలకు క్యాన్సిల్ అనేది అరుదైన విషయం కాకపోతే దీని గురించి అవగాహన చాలా ముఖ్యం . పూర్తిగా నయం అయ్యే అవకాశాలు చాలా మెరుగుగా ఉంటాయి (దాదాపు 80 శాతం ), పుట్టిన నాటి నుండి 18 సంవత్సరాలు వరకు వచ్చే అవకాశాలు ఉంటాయి . చిన్నపిల్లలకు వచ్చే క్యాన్సర్ యొక్క చికిత్స విధానాలు , పెద్దవారికి వచ్చే క్యాన్సర్ లకు చాలా తేడా ఉంటుందని అన్నారు . పిల్లల క్యాన్సర్ చికిత్సలన్నింటిలోనూ శస్త్రచికిత్స , కీమోథెరపీ రేడియేషన్ , టార్గెటెడ్ థెరపీ , ఇమ్యునోథెరపీ మరియు స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంట్ ( ఎముక మజ్జ మార్పిడి ) ఉపయోగిస్తారు . మెరుగైన రిజల్ట్ రావడం కోసం చిన్నపిల్లలకి నిర్దేశించబడిన చిన్నపిల్లల డాక్టర్ క్యాన్సర్ స్పెషలిస్ట్ పర్యవేక్షణలో చికిత్స జరగాలని తెలిపారు . పిల్లల్లో నిరంతరం తగ్గని జ్వరం , రక్తస్రావం , కీళ్ల నొప్పులు ,




రక్తలేమి , కంతలు , తగ్గని వాంతులు , కొత్తగా మెల్లకన్ను రావడం , రాత్రి వేళలో తగ్గని తలనొప్పి వంటివి లక్షణాలు ఉంటే వెంటనే తల్లిదండ్రులు సంబంధించిన డాక్టర్ ను సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు . సెప్టెంబర్ నెల చిల్డ్రన్స్ ఎవర్నెస్ మంత్ కాబట్టి దీంట్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించమని అన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ డిప్యూటీ జనరల్ మేనేజర్ అనీష్ కుమార్ తివారి , మేనేజర్లు బాల కృష్ణ , సాయి రామ్ పాల్గొన్నారు .

## పలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** 48వ డివిజన్ సారధి నగర్,వెంకటేశ్వర నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు పాల్గొని మండపంలో ఉన్న వినాయకుని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి పూలమాలతో స్వామి వారి ఆశీస్సులు పొంది అన్న వితరణ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పండగ అంటే వినాయక చవితి అని ఈ పండగని పురస్కరించుకొని వాడవాడలో అనేక ఉత్సవ కమిటీలు వినాయక మండపాలు ఏర్పాటు చేసుకొని భక్తులకు ఆ స్వామి వారి దైవదర్శనాన్ని కలిగిస్తూ మహిళలు భక్తి పర్వంతో చేసే కుంకుమ పూజ, పిల్లలకు సరస్వతీ పూజ ఆ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించే దిశగా భక్తులకు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని. ఈ ప్రాంతంలో వివిధ వినాయక మండపాలలో ఏర్పాటు చేసిన పలు అన్నదాన కార్యక్రమంలో మాకు పాల్గొనటం చాలా సంతోషకరంగా ఉందని స్వామివారి కృపాకటాక్షముతో మనమంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు,భక్తులు పాల్గొన్నారు.



## చేవెళ్ల ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయం (ఎస్ టిఓ) లో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. బాధితునీ మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేయగా అందులో నుంచి రూ.1 లక్ష లంచం తీసుకుంటున్న సమయంలో సంబంధిత అధికారులను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ముందస్తు ప్రణాళికతో ట్రెజరీ కార్యాలయంలో దాడులు నిర్వహించి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల అనంతరం కార్యాలయంలోని రికార్డులను ఏసీబీ అధికారులు పరిశీలిస్తూ పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. లంచం డిమాండ్ చేసిన అధికారులపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల్లో భాగంగా ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రభుత్వ సేవల కోసం ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.



## మంత్రి పొంగులేటి సమక్షంలో మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్ లో చేరిక



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గురువారం ఎం వి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిపిఎం పార్టీ ఖమ్మం రూరల్ మండల నాయకులు, ఖమ్మం రూరల్ ఎం వి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ పార్టీలో చేరడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం , మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి హరినాధ బాబు, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి , నాయకులు మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి , సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్ , సర్పంచ్ పాపా నాయక్ , ప్రతాపనేని రఘు , గుండు నాగేశ్వరావు , బుర్ర రాజేష్ , టీం పొంగులేటి పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరెంపుల బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థినిని అభినందించిన అడిషనల్ కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** జాతీయ సైన్స్ సెమినార్–2026లో భాగంగా “Indian Energy Basket 2047: Prospects అండ్ Challenges” అంశంపై నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌లో త్రివేణి పాఠశాల, ఖమ్మం శాఖకు చెందిన కె. వనిషా రెడ్డి ప్రథమ స్థానం సాధించారు. జిల్లా సైన్స్ మ్యూజియం, ఖమ్మంలో నిర్వహించిన ఈ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, ఇంచార్జ్ డి.ఎస్.ఓ. వెంకటేశ్వర్లు ఇ విద్యార్థినిని, గైడ్ టీచర్స్ బాలాజీ, షరీఫ్ లను అభినందించారు. విద్యార్థిని వనీషా రెడ్డికి పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ,వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## 48వ డివిజన్‌లో ఘనంగా శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ కుంకుమ పూజ



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 19వ వినాయకుడి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమానికి కుంకుమ పూజ దాత అల్లె సాయి కిరణ్ దంపతులు బాధ్యత వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు నాగళ్ల దీపక్ చౌదరి దంపతులు హాజరై శ్రీ సాయి గణేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీపక్ చౌదరి దంపతులను కాంగ్రెస్ డివిజన్ నాయకులు అల్లె సాయికిరణ్, శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. 48వ డివిజన్‌లో ప్రతి సంవత్సరం శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించడం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు.కుంకుమ పూజ అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతిని అందజేసి సంతోషంగా పంపించారు.ఈ సందర్భంగా శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ 48వ డివిజన్ సభ్యులు మాట్లాడుతూ 19వ వినాయకుడి వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన కుంకుమ పూజకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా భక్తుల సహకారంతో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

## న్యూ విజన్ స్కూల్లో ప్రారంభమైన ఖమ్మం అర్బన్ మండల క్రీడలు





**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** గురువారం న్యూ విజన్ పాఠశాల క్రీడ మైదానంలో ఖమ్మం అర్బన్ మండల్ నార్త్ లెవెల్ గేమ్స్ మీట్ ను ఎంఈఓ శైలజా లక్ష్మి డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి క్రీడల కన్వీనర్ ఎండి అబుద్ అలీ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడల్ని ప్రారంభించారని ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిని శైలజాలక్ష్మి , డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి, కన్వినర్ న్యూ విజన్ స్కూల్ ప్రిన్సిపల్ అబుద్ ఆలీ, డివిజన్ స్కూల్ డైరెక్టర్స్ కార్తీక్, స్ఫూర్తి మాట్లాడుతూ ఖమ్మం అర్బన్ మండలం నార్త్ లేవల్లోని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మొదటిరోజు అండర్ 14, 17 , బాలుర కబడ్డీ కోకో వాలీబాల్ మొత్తం 105 టీములకు గాను 864 మంది విద్యార్థులు పాల్గొనడం క్రీడా స్ఫూర్తి కి నిదర్శనంగా జిల్లా స్థాయి క్రీడలకు మించి క్రీడల్లో పాల్గొనుటకు వచ్చిన అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పి గెలుకోటములని స్పోర్టివ్ గా తీసుకోవాలని వారు సూచించారు. మండల కమిటీ సభ్యులు నాగుల్ మీర , రాము నాగ ప్రసాద్ , రోజ, సంపత్ కుమార్, విజయ కుమారి, మరియు పిడి పిఇటిలు నాగేశ్వరరావు, నరసయ్య కోకో నేషనల్ రేఫరి, సత్యనారాయణ కబడ్డీ నేషనల్ రేపరీ, మరియు ఆర్గనైజింగ్ పిడీలు సంపత్ కుమార్ వెంకటేశ్వర్లు శంకర్ తులసి ప్రైవేట్ స్కూలు పిఈటి ,పి డి లు పూర్తి సహకారం అందించి టోర్నమెంట్ విజయం కావడానికి సహకారం అందించారని సెక్రటరీ బి కృష్ణయ్య తెలియజేశారు.

## శ్రీనివాస్ నగర్ పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు

### - సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 27 వ డివిజన్ ప్రాంతంలో శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో ఉన్న పేదల ఇల్లులను అభివృద్ధి పేరుతో తొలగించడం కోసం నోటీసులు ఇవ్వటాన్ని సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తూ గురువారం స్థానిక బైపాస్ రోడ్ లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, పేదల జోలికి వస్తే ఊరికినేది లేదని, ఇష్ట రాజ్యం నడవదని ఖబర్దార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం మాట్లాడుతూ పేద ప్రజలు గత 55 సంవత్సరాల నుంచి ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్నారని, పట్టాలతోపాటు ఇంటి పన్ను, కరెంటు బిల్లు చివరికి ఇందిరమ్మ ఇల్లులు కూడా బిల్లులు శాంక్షన్ అయి ఉన్నాయని ఒక పథకం ప్రకారంగా బడాబాబులు ఆ ప్రాంతాన్ని కబ్జా చేయడానికి కోసం పేదలకు నోటీసులు ఇచ్చారని అవసరమైతే ఆ ప్రాంతంలో ఉన్న టింబర్ డిపోలు ఊరు బయటకు మార్చాలని, పేద జోలికి పోతే ఊరుకునేది లేదని గతంలో పువ్వాడ నాగేశ్వరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆ ప్రాంతంలో అనేక సౌకర్యాలు కల్పించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతల తప్ప పేదలకు ఎక్కడ కూడా తలదాచుకోవటం కోసం స్థలాలు ఇవ్వటం లేదని, ఇంతవరకు ఎక్కడా కూడా ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని జిల్లా అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే సిపిఐ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివ రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, వరద నరసింహారావు, బోడ వీరన్న, ఎస్కే సైదా, నామ విజయ్ కుమార్, జాల నరసింహారావు, ఎస్కే చానా, ఎండి మజీద్, ఎస్కే కరీం, ఎం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఖమ్మంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని, ప్రజాస్వామ్య పాలనకు సంబంధించిన చారిత్రాత్మక పరిణామాలను స్మరించుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞానం, సమాచారాన్ని అందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు, యువతలో చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు గ్రంథాలయాలు మరింత చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల చారిత్రాత్మక పోరాటాలు, త్యాగాలు, ప్రజాస్వామ్య ఆకాంక్షలను నేటి తరానికి చేరవేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ, కార్యాలయ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## కన్నం ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం విజయవంతం



**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ సారధి నగర్ వారి ఆధ్వర్యంలో 21 వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన లలితా సహస్రనామ సహిత లక్ష్మీ పూజ కుంకుమ పూజా కార్యక్రమానికి అవసరమైన పూజా సామాగ్రిని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వితరణ చేసి పూజలో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని మహిళలందరూ సామూహికంగా చేసే కుంకుమ పూజ లాంటి కార్యక్రమాల ద్వారా ఐకమత్యం పెంపొందుతుందని మహిళల పూజల ద్వారా ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో ధర్మ పరిరక్షణ జరుగుతూ సోదర భావం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంత బ్రహ్మాండంగా కార్యక్రమాలు నిర్వహించిన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చేతి శ్రీనివాస్, దండా శివరాం, మల్యాల హరికృష్ణ, చిట్టం శెట్టి శ్రీనాథ్, సంతోష్, ధను, వంగాల రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## యువతే దేశానికి బలం, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి : ఎం ఏ పర్హా

**ఖమ్మం, సెప్టెంబర్ 17 ( నేటి శుభోదయ ) :** వరంగల్‌లోని మామనూర్ పిటిసి లో నిర్వహించిన Youth Speaking Event లో Miss India Fitness Ambassador అండ్ Changemaker M.A. Farha యువతను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసం చేశారు. NCC కమాండెంట్ Col. S.K. Bhadra Sir ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన M.A. Farhaను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్మీ అధికారులు, NCC అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లు, NCC క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా M.A. Farha మాట్లాడుతూ "యువతే దేశానికి బలం, దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతలోనే ఉంది" అని అన్నారు. నేటి యువత ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, మానసిక ఒత్తిడి, సామాజిక బాధ్యత వంటి అనేక సవాళ్లను ప్రస్తావిస్తూ, వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. యువత కేవలం తమ వ్యక్తిగత విజయాల గురించి మాత్రమే కాకుండా, సమాజం, దేశం కోసం కూడా ఏదైనా చేయాలనే ఆలోచనను పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, మంచి విలువలు మరియు సేవా భావం ప్రతి యువకుడి జీవితంలో ముఖ్యమైనవని వివరించారు."మన దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి యువకుడు బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలి. మనం దేశం నుంచి ఏమి పొందామనే దానికంటే, దేశానికి మనం ఏమి చేయగలమనే ఆలోచనతో ముందుకు సాగాలి" అని M.A. Farha అన్నారు. ఆమె ప్రసంగం NCC క్యాడెట్లు, విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. యువతకు దిశానిర్దేశం చేస్తూ, దేశ సేవ పట్ల బాధ్యతను గుర్తుచేసిన ఈ Youth Speaking Event అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.




## మహన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఇంటెలిజన్సీ ఎస్పీ

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని అగ్రహారం రైల్వే గేట్ సమీపంలోని వినాయకుని మండపం నిర్వాహకులు గురువారం చేపట్టిన మహన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిఇంటిలిజెన్స్ ఎస్పి రామోజి రమేష్, వార్త న్యూస్ పేపర్ ప్రాంతీయ మేనేజర్ జాగు వెంకటరత్నం, ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి, అర్బన్ సీఐ భాను ప్రకాష్ లు ప్రారంభించారు. ముందుగా గణనాధుని వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో వారు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.తర్వాత మహన్నదాన కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅగ్రహారం కాలనీ లో గత 16 ఏళ్లుగా వినాయకుణ్ణి ప్రతిష్టించి ఆరాధించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం కమిటీ నిర్వాహకులు బండారు నర్సయ్య, బసవమ్మ, నల్లి శ్యామ్,శారదల దంపతులు అతిథులను శాలువలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బండారు ఏడుకొండలు, జ్యోతి,రామకృష్ణ, రేణుక,భాస్కర్,వీరకుమారి,చింటూ,రామకృష్ణ, స్థానిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బీసీ హక్కుల సాధన సమితి బలోపేతానికై ప్రత్యేక చర్యలు

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని నియోజకవర్గ, మండలాల్లో బీసీ హక్కుల సాధన సమితి నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకులు కలవేణి శంకర్ తెలిపారు. గురువారం హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఆ సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీ లకు బీసీ విద్యార్థి యువజన మహిళ ఇలా అన్ని రంగాల్లో ఉన్న వారికి అండగా ఉంటుందని సంఘ సభ్యత్వం చేర్పించి, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాలని దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్న నేటి తరుణంలో బీసీల చిరకాల స్వప్నాలైన బీసీ జన గణన కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ తో పాటు రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో బిసి సబ్ ప్లాన్ సాధన కొరకు సాగే ఉద్యమాలకు నేతృత్వం వహించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలిపారు. కొంతమంది వ్యక్తులు బీసీ సంస్థలు ఏర్పాటు చేసుకొని ఏదో ఒక రాజకీయ పార్టీతో అంటకాగుతూ పార్టీలలో చేరుతూ తరచూ పార్టీలు మారుతూ వారు మాత్రమే అభివృద్ధి చెంది సంఘాన్ని పట్టించుకోకుండా బీసీలకు ద్రోహం చేస్తున్నారని అలాంటి వారి పట్ల బీసీలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షత వహించగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు గత కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టి భవిష్యత్తు కార్యక్రమాలను సంఘం యొక్క ఉద్దేశాలను వివరించారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, సిహెచ్ దశరథ, పల్నాటి యాదయ్య, చింతకింది కుమారస్వామి, ఎల్ శ్రవణ్ కుమార్, ఏషాల అశోక్, వనం సత్యనారాయణ, ప్రమీల, అంబటి బాపురాజు, కృష్ణ, చిలకరాజు శ్రీను, జె లక్ష్మి , మహాలక్ష్మి , నరసమ్మ, మనోజ్, చారి, రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు

**వనపర్తి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల యువకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రధాని మోదీ దేశ అభివృద్ధికి చేస్తున్న కృషిని మరియు వికసిత్ భారత నిర్మాణంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర చాలా ముఖ్యదాయకం, ప్రధాని నరేంద్ర మోదీని స్ఫూర్తిదాయకంగా తీసుకొని యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న యువకులు పిలుపునిచ్చారు. అనంతరం దేశ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, కన్వీనర్ సంపత్ కుమార్, కో కన్వీనర్ గోపి నాయుడు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జింకల కిరణ్ కుమార్, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భగవాన్, సీనియర్ నాయకులు డి నారాయణ, కోళ్ల అంజనేయులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## చదువుల గణనాథుడికి కి సరస్వతి పూజలు

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లోగల తారకరామా ఆటోనగర్లో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలోశ్రీ మేధో దక్షిణామూర్తి లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సరస్వతి విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సీతారామ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండపం వద్ద ప్రతిరోజు గణపతి మాల వేసుకున్న స్వాములకు అన్నదానం నిర్వహించబడును. శనివారం రోజున సిద్ధి బుద్ధి సమేత విగ్నేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మహంకాళి మల్లికార్జునరావు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశ గాని రవి, గుజ్జుల వెంకట రెడ్డి ,దొంతర బోయిన భద్రం, కనకం రామకృష్ణ కొనకటి షామేందర్ రెడ్డి, గంగవరపు శ్రీనివాసరావు, పగడం ప్రసాద్, గన్న శ్రీనివాసరావు, రాకేష్ ,భాస్కర్, ఫోర్ వీలర్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ

**ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం అడిషనల్ డీసీపీ రామానుజం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిదంగా సిటీ అర్ముడ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



## గూడెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించిన సలీమా



**వనపర్తి, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన విద్యార్థి పింజరి సలీమ తండ్రి పింజరి పెద్ద ఖాసీం కూతురు నీట్ 2026 లో 421 మార్కులు సాధించి నోవ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ కాలేజీ హైదరాబాద్ నందు ఎంబీబీఎస్ సీటు సాధించడము జరిగింది. ఈ విద్యార్థిని గూడెం గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మన గూడెం గ్రామానికి చెందిన పేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డ పట్టుదలతో, స్వయం కృషితో ఎంబీబీఎస్ సీటు సాధించడము ఎంతో గర్వకారణం, అదే విధంగా మిగతా గ్రామంలోని విద్యార్థులకు ఆదర్శ ప్రాయం. ఇక ముందు కూడా గ్రామంలో సలీమను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు శాలువా కప్పి సత్కరించారు

## బోనకల్ గ్రామపంచాయతీలో ఘనంగా

### తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను స్మరించుకుంటూ, స్వేచ్ఛా సమాజ నిర్మాణం కోసం నాటి పోరాట యోధులు చేసిన త్యాగాలను కొనియాడారు. ప్రజలంతా ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, గ్రామ పెద్దలు గుణపనేని సుధాకర్ రావు, గంగుల శ్రీను, మోర్ల శ్రీను, యార్లగడ్డ రమేష్, పోటు వెంకటేశ్వర్లు, నందమూరి సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, మీసేవ కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ పాలకవర్గం మరిదు శేషు, షేక్ మేర సాహెబ్, యార్లగడ్డ కుమారి, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదాడి ప్రభాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్‌రెడ్డి సతీమణి మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హైదరాబాద్‌లోని వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మాణిక్యమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి.. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాణిక్యమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. మంత్రి వెంట పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా కంఠం శిరీష కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**శామీర్ పేట, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి శామీర్‌పేట్ మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డితో కేక్ కట్ చేయించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూలగుచ్ఛాలు అందజేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు పార్టీ బలోపేతం, ప్రతిష్ఠ కోసం శిరీష కృష్ణారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు.ప్రజా సేవలో మరింత ఉన్నతంగా రాణిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా, సోషల్ మీడియా వేదికల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ కంఠం శిరీష కృష్ణారెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపిన అభిమానానికి, ఆత్మీయతకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి




**మంథని, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** మంథని మండల, పట్టణ బీజేపీ శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణ ప్రాంతం కొనసాగిందని పేర్కొన్నారు. అనంతరం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో'తో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మంథని మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, కో–కన్వీనర్ నంపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కరెంగుల రాజశేఖర్, మాజీ పట్టణ అధ్యక్షుడు బుడిద తిరుపతి తదితర సీనియర్ నాయకులు, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, బోయిని నారాయణ, చిలివేరు సతీష్, నరమల్ల కృష్ణ, మణుగు కొమురయ్య, దొడ్డిపట్ల శంకర్, పార్వతి విష్ణు, అయింటి మల్లేశ్, కొరవేన సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతతో రైతుల పై తీవ్ర భారం





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో రైతుల గోసులు రైతుల ఇబ్బందుల పట్ల ఎంతో ఆందోళన చెందుతూ,8 గంటల విద్యుత్ సరఫరాలోనూ గంటల తరబడి కోతలు, 24 గంటల కరెంటును ,వెంటనే పునరుద్ధరించాలి,లేకపోతే రైతులతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నాకురుమిద్ద తీవ్రమైన ఎండల సమయంలో విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పార్టీ కురుమిద్ద గ్రామ కార్యదర్శి, 8వ వార్డు సభ్యులు మడ్డి సురేష్ మాట్లాడుతూ,గతంలో రైతులకు 24 గంటల విద్యుత్ అందుబాటులో ఉండేదని, ఆ తర్వాత 12 గంటలకు, ప్రస్తుతం 8 గంటలకు పరిమితం చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం 8 గంటల సరఫరాలో కూడా మధ్యలో ఒకటి, రెండు గంటల పాటు కోతలు విధిస్తుండటంతో, వాస్తవంగా రైతులకు అందుతున్న విద్యుత్ మరింత తగ్గిపోతోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో 6 గంటలకు కూడా సరఫరా పరిమితమవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో వరిపంటలు ఎండిపోతున్నాయని, పాడి పశువులకు నీటి సమస్యలు ఏర్పడుతున్నాయని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని మడ్డి సురేష్ పేర్కొన్నారు.ధర్నా హెచ్చరికరైతుల సహనాన్ని పరీక్షించవద్దని విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరిస్తున్నాం. వెంటనే విద్యుత్ కోతలను నిలిపివేసి, వ్యవసాయానికి నిర్ణీత సమయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి.ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కురుమిద్ద గ్రామంలోని రైతులను సమీకరించి, సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం. అవసరమైతే రైతులతో కలిసి వరుస ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం.రైతుల పంటలు ఎండిపోతుంటే అధికారులు మౌనంగా ఉండటం సరికాదు. విద్యుత్ కోతల వల్ల ఒక్క రైతు కూడా నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతుల డిమాండ్లను పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో జరిగే ఆందోళనలకు విద్యుత్ శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది అన్నారు.

## యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబు దారుణ హత్య

**యూట్యూబర్ వైష్ణవిని దారుణంగా చంపిన కేసులో ప్రధాన నిందితుడైన భర్త హరిబాబు హత్య**

**నిజామాబాద్ నగరంలోని ఆర్‌ఆర్ చౌరస్తా వద్ద పగటిపూటే వేటకొడవళ్లతో వేటాడి చంపిన ప్రత్యర్థులు?**

**గతంలో గర్భవతి అని కూడా చూడకుండా భార్య వైష్ణవిని చంపినందుకే హరిబాబుపై పగతో ఈ దాడి చేసినట్లు సమాచారం?**

**అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై హత్య జరగడంతో నిజామాబాద్‌లో తీవ్ర కలకలం**

**ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించిన పోలీసులు.. కేసు నమోదు చేసి నిందితుల కోసం తీవ్ర గాలింపు**



**నిజామాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** నిజామాబాద్ నగరంలో దారుణ ఘటన చోటు చేసుకుంది.రాజారాజేంద్ర చౌరస్తా మల్టీఫ్లెక్స్ థియేటర్ సమీపంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కారులో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు థియేటర్ సమీపంలో కూరగాయలు అమ్మే ప్రాంతానికి వచ్చారు.కారు లో నుండి ఒక వ్యక్తి దిగి అక్కడ హరిబాబు అనే వ్యక్తిని తమతో తెచ్చుకున్న కొబ్బరికాయలు కోసే కత్తితో నరికారు.ఆ తరువాత కారులో ఎక్కి పరారైనారు.దీంతో ఆ వ్యక్తి హరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న రెండో టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురికి తరలించారు.ఏసీపీ ప్రకాశ్ సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.హత్యకు గురైన హరిబాబు ప్రముఖ యూట్యూబర్ వైష్ణవి హత్య లో నిందితుడిగా భావిస్తున్నారు.ఈ కక్షతోనే హరిబాబును హత్య చేసినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేస్తున్నారు.త్వరలోనే పూర్తి వివరాలు తెలియనున్నాయి.

## నిర్దవెల్లిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**కేశంపేట, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్దవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ భాస్కర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, ఉపసర్పంచ్ సపూర అమీర్, వార్డు సభ్యులు చెన్నయ్య, చంద్రయ్య, రిజ్వాన బేగం, మోహిజ్, మంజుల, జంగేశ్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామ నాయకులు దిద్దెల జంగయ్య, ఉమాపతి, ముత్యాలు, ఖాజా, బోడ మల్లేష్, బాలు, షాబూ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ప్రేమలత, సులోచన, వనజ, జయమని, ఆశ కార్యకర్తలు కరుణ, సంగీత, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి.. కళాశాలకు సామగ్రి అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా చింతకుంటపల్లి గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థులకు ఉపయోగపడే బీరువా, కుర్చీలను అందజేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడే సామగ్రిని అందించడం అభినందనీయమని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌తో పాటు అధ్యాపకులు సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంధ్య శ్రీకాంత్, అధ్యాపకులు అసిఫ్ ఉద్దీన్, సదానందం గౌడ్, నాగయ్య, ధ్రువ కుమార్, మల్లేష్, రాణి, శ్రీనివాస్, తిరుపతి, బీఆర్ఎస్ యువ నాయకులు కార్తిక్, నాగేష్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందాలి
## బదిలీ అయిన ఎస్ఐలకు సీఐ ఘన వీడ్కోలు

**నాగోల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** : పోలీసు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ సూచించారు.నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలుగా విధులు నిర్వహించి చైతన్యపురి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన పి. శివనాగ ప్రసాద్, బి. రమేష్‌లకు గురువారం నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పోలీసు విధుల్లో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నాగోల్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండేళ్ల నాలుగు నెలల పాటు విధులు నిర్వహించిన శివనాగ ప్రసాద్, రమేష్‌లు నిబద్ధతతో పనిచేశారని అభినందించారు. పలు కేసుల దర్యాప్తులో చొరవ చూపడంతో పాటు ప్రజలకు భద్రత కల్పించడంలో సేవలందించారని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ఇద్దరు ఎస్ఐలు కొత్త బాధ్యతల్లోనూ సమర్థవంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.బదిలీ అయిన ఎస్ఐలు పి. శివనాగ ప్రసాద్, బి. రమేష్ మాట్లాడుతూ.. నాగోల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో తమకు సహకరించిన పోలీసు సిబ్బంది, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం, సిబ్బంది సమన్వయంతోనే తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు. నాగోల్‌లో పనిచేసిన కాలం తమకు మంచి అనుభవాన్ని అందించిందని



తెలిపారు.అనంతరం పోలీసు సిబ్బంది, స్థానిక నాయకులు బదిలీ అయిన ఎస్ఐలను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వారి సేవలను గుర్తుచేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చెరుకు చిరంజీవి గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు అనంతుల జంగా రెడ్డి, సతీష్ యాదవ్, బీజేపీ నాయకులు చింతల సురేంద్ర యాదవ్, నవచైతన్య యువజన సంఘం అధ్యక్షుడు చెరుకు ప్రవీణ్ కుమార్, చెందగోని గోవర్దన్ గౌడ్, సిద్దాల ఐలయ్య, డప్పు వినోద్, కేతిరెడ్డి పద్మారెడ్డి, శామల యాదగిరి, విజయ్ సింహారెడ్డితో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**బోనకల్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** : బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ... తెలంగాణ విమోచన ఉద్యమ చరిత్రను, నాటి పోరాటాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల త్యాగాలను నేటి తరం విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ



కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు కొండ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యం
### వెల్జాల్‌లో ఘనంగా ప్రధాని మోడీ జన్మదినోత్సవం శ్రీనివాస్ రెడ్డి

**పినపాక, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** : పినపాక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏడిఏ తాతారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజాపాలన ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగ తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజాపాలన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు



మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రమేష్, ఆర్ ఐ శ్యామ్, జిపిఓ నాగయ్య , సర్వేయర్ నరేష్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో ఘనంగా ప్రధాని మోడీ జన్మదినోత్సవం

**తలకొండపల్లి , సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని స్థానిక ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి,వెల్జాల్ గ్రామం లో 'ఆశీర్వాద దీపం' వెలిగించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచం గుర్తించిన గొప్ప మేధావి, అద్భుతమైన నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. దేశాన్ని నిరంతరం అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఇలాంటి గొప్ప నేత



తమ పార్టీలో ఉండటం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల అదృష్టమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ భగవంతుని ఆశీస్సులతో వందేళ్ల పాటు పూర్తి ఆయురారోగ్యాలతో జీవించాలని, దేశానికి మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షుడు చింతకాయల రాము, అయిల్ శ్రీశైలం గౌడ్, తిరుమణి రాఘవేందర్ గౌడ్, రిపోర్టర్ విజయ్ యాదవ్,ఇంజామూరి నరసింహ ముదిరాజ్,గుంత రవి,ఆంజనేయులు, ఒట్టేల శ్రీశైలం,మారుతీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతపట్లలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** : యాచారం మండలంలోని గురువారం చింతపట్ల గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర జెండా ఆవిష్కరణ నిర్వహించిన సందర్భంగా సర్పంచ్ తొట్ట రమేష్ ,గ్రామ ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ,తెలంగాణ అమరవీరుల మరొకసారి గుర్తుచేసుకొని వారసత్వాన్ని అందిపుచ్చుకొని,ప్రజా పాలన అందించిన ఆనాటి దొరల పెత్తనాన్ని ,భూస్వాముల పెత్తనాన్ని ఎదిరించిన అమరవీరులను,మరొకసారి తలుచుకుంటూ,తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు చింతపట్ల గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమం చేయడం అనేది జరిగింది అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ పంచాయతీ అధికారి సెక్రటరీ,గ్రామ పెద్దలు , వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువతీ యువకులు, ప్రజా సంఘాల బాధ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బాలికలందరికీ టీడీ టీకా అందేలా చర్యలు
### - డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్



**మేడ్చల్ కలెక్టరేట్,కిస్తాపూర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** : మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ మేడ్చల్ మండలం కిస్తాపూర్ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న టీడీ (టెటనస్–డిఫ్తీరియా) టీకా శిబిరాన్ని సందర్శించారు. టీకా కార్యక్రమం నిర్వహణ, విద్యార్థినుల హాజరు, అర్హులైన విద్యార్థినుల గుర్తింపు, లబ్ధిదారుల జాబితా, టీకా రిజిస్టర్, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.అలాగే వ్యాక్సిన్ క్యారియర్, కోల్డ్ చైన్ నిర్వహణ, టీకా సీసాల గడువు తేదీలు, బ్యాచ్ నంబర్లు, సిరింజ్‌లు, టీకా వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను డీఎంహెచ్‌వో పరిశీలించారు. అర్హులైన విద్యార్థినులందరికీ టీకా అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.టీకా వేసే ముందు విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని, టీకా అనంతరం అసౌకర్యం లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. వ్యాక్సిన్‌లను నిర్దేశిత ఉష్ణోగ్రతలో భద్రపరుస్తూ, కోల్డ్ చైన్ పద్ధతులను కచ్చితంగా పాటించాలని సూచించారు.టీకా కార్యక్రమానికి అవసరమైన సిరింజ్‌లు, పత్తి, వ్యర్థాల సేకరణ పెట్టెలు, అత్యవసర వైద్య సామగ్రి ముందుగానే అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య రక్షణకు టీకా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ టీకా అందేలా చర్యలు తీసుకోవాలని డా. ఆనంద్ సూచించారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్



**మంథని, కిస్తాపూర్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ** : సెప్టెంబర్ 17 సందర్భంగా మంథని నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ పోలీస్ స్టేషన్ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు.తదుపరి గుంజపడుగులోని స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల స్మారక స్థూపం వద్ద కాంగ్రెస్ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు, బహుజనులు సాగించిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620